
aruhi
aruhi group
MAHAA PRABHA NEWS
Delivering truth with integrity – the voice of the people."
Email : info@mahaaprabha.com
www.mahaaprabha.com - 9160600610
VINTAARA INSTITUTE OF TECHNOLOGY
Build Your Dream Career
ADMISSION OPEN
HYDERABAD & VIJAYAWADA & VISAKHAPATNAM & GUNTUR

నమస్తే
# మహాప్రభ
ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ
శనివారం
4-07-2026 సంపుటి : 01 సంచిక :103 పేజీలు : 08 వెల :₹ 5/-
తెలుగు దినపత్రిక

BESQATI
www.besqati.com
besqati.com
Contact : info@besqati.com

Published From RANGAREDDY,TELANGANA.తెలంగాణ mahaaprabha.com NAMASTEY MAHAAPRABHA RNI NO : TGTEL/26/A0738 info@mahaaprabha.com

## భారత్ చమురు దిగుమతుల్లో
# రష్యాదే పైచేయి

- జూన్‌లో 52 శాతం వాటా మాస్కోదే
- రికార్డు స్థాయిలో రోజుకు 26 లక్షల బ్యారెళ్లు
- ఇరాక్ నుంచి భారీగా తగ్గిన సరఫరా
- ఇరాన్ చమురు పునరాగమనం ఇప్పట్లో కష్టమే

భారత ఇంధన భద్రతలో రష్యా ప్రాధాన్యం మరింత పెరిగింది. జూన్‌లో భారత్ దిగుమతి చేసుకున్న మొత్తం ముడి చమురులో తొలిసారిగా సగానికి పైగా (52 శాతం) రష్యా నుంచే వచ్చింది. రష్యా నుంచి రోజుకు 26 లక్షల బ్యారెళ్ల చమురు దిగుమతి చేసుకోవడం ద్వారా భారత్ కొత్త రికార్డు సృష్టించింది. మరోవైపు ధరల కారణంగా ఇరాక్ నుంచి సరఫరా భారీగా తగ్గింది. అమెరికా ఆంక్షల నేపథ్యంలో ఇరాన్ చమురు తిరిగి భారత్‌కు రావడం కూడా ఇప్పట్లో సాధ్యమయ్యే అవకాశాలు కనిపించడం లేదని మార్కెట్ విశ్లేషకులు చెప్తున్నారు.

3లో



## నాలుగో విడత రైతు భరోసా
# నిధులు విడుదల

- నాలుగు నుంచి ఐదెకరాల్లోపు ఉన్న రైతుల ఖాతాల్లో రూ.1188 కోట్లు జమ
- ఇప్పటివరకు 65.76 లక్షల మంది రైతులకు రూ.6590.37 కోట్ల రైతుభరోసా సాయం
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్ -03 జూలై (మహాప్రభ ).
రైతుభరోసా పథకం కింద నాలుగో విడతలో నాలుగు నుంచి ఐదెకరాల వరకు సాగుభూమి కలిగిన రైతుల ఖాతాల్లో రూ. 1188 కోట్లను శుక్రవారం రాష్ట్ర సర్కారు జమ చేసిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ విడతలో 4.41 లక్షల మంది రైతులు రైతుభరోసా సాయాన్ని పొందారని పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటివరకు మొత్తంగా ఈ సీజన్‌లో రైతుభరోసా పథకం కింద 65.76 లక్షల మంది రైతుల ఖాతాలకు రూ.5402.37 కోట్ల సహాయాన్ని ప్రభుత్వం విడుదల చేసిందని మంత్రి తెలిపారు.

-మిగతా 3 లో



## తెలుగు రాష్ట్రాల
# ప్రజలకు అలర్ట్

- నేటి నుండి 7 రోజుల పాటు దంచికొట్టనున్న వర్షాలు
- హైదరాబాద్, అమరావతి వాతావరణ కేంద్రాల ఉమ్మడి బులేటిన్
- ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40-50 కి.మీ. వేగంతో ఈదురు గాలులు
- తెలంగాణలోని ఉత్తర జిల్లాలకు భారీ నుండి అతి భారీ వర్ష సూచన
- ఏపీ తీరప్రాంతాలు, రాయలసీమలోనూ విస్తారంగా వర్షాలు

హైదరాబాద్ -03 జూలై (మహాప్రభ ).
నైరుతి రుతుపవనాల ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో రాబోయే వారం రోజుల పాటు వాతావరణం పూర్తిగా మారిపోనుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో జులై 3 నుండి జులై 9 వరకు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. ఈ మేరకు హైదరాబాద్, అమరావతి వాతావరణ కేంద్రాలు ఉమ్మడిగా వాతావరణ బులేటిన్‌ను విడుదల చేశాయి. రాబోయే 7 రోజుల పాటు రెండు రాష్ట్రాల్లోనూ ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురుస్తాయని, కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని స్పష్టం చేశాయి. తెలంగాణ వాతావరణ సూచన (జులై 3 - 9):

-మిగతా 3 లో

## బీఆర్ఎస్ పాలన
# అప్పులమయం

**కేసీఆర్ పాలనలో అప్పు రూ.8.21 లక్షల కోట్లు**

- ఈ దోపిడీకి కారణం ఆయనే
- అసెంబ్లీకి వచ్చి సమాధానం చెప్పాల్సిందే
- కేటీఆర్, హరీశ్‌రావు స్థాయి ఏంటీ?
- కాంగ్రెస్ అప్పు రూ.1.77 లక్షల కోట్లు
- బీఆర్ఎస్ అప్పులు, వడ్డీలు కలిపి రూ.2.08 లక్షల కోట్లు చెల్లించాం
- అబద్ధాలతో విషప్రచారం ఇంకెంత కాలం
- సింగరేణి బొగ్గుపై సమగ్ర నివేదిక ఇవ్వండి
- విజిలెన్స్ డైరెక్టర్‌కు ఉప ముఖ్యమంత్రి భట్టి ఆదేశం



3

"కేసీఆర్ అసెంబ్లీలో రుణాలపై సమాధానం చెప్పాలి.. బీఆర్ఎస్ హయాంలో రూ.8.21 లక్షల కోట్ల అప్పు -- కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే రూ.2.08 లక్షల కోట్లు చెల్లించింది" అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సవాల్ విసిరారు. సింగరేణిపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపిస్తూ, బొగ్గు నిల్వలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని విజిలెన్స్ డైరెక్టర్‌ను ఆదేశించినట్లు వెల్లడించారు.



## ఖమేనీ అంత్యక్రియలు
# ప్రారంభం..

- అంతిమ వీడ్కోలుకు ఏర్పాట్లు
- టెహ్రాన్‌కు చేరిన అయతొల్లా ఖమేనీ భౌతిక కాయం
- నేడు, రేపు ప్రజల సందర్శనకు అనుమతి
- 6న అంతిమ యాత్ర..9న ఖననం
- తండ్రి అంత్యక్రియలకు మొజ్తాబా దూరం?

3

## జూలై-సెప్టెంబర్
# మధ్య ఎల్ నినో ఉధృతం..

- జులై--సెప్టెంబరు మధ్య ఎల్‌నినో తీవ్రత పెరిగే అవకాశం
- వాతావరణంలో తీవ్రమైన మార్పులపై ఐక్యరాజ్యసమితి హెచ్చరిక
- కరువు, భారీ వర్షాలు, ఉష్ణోగ్రతల తీవ్రత పెరిగే సూచనలు
- ప్రపంచవ్యాప్తంగా అసాధారణ వాతావరణ పరిస్థితులు నెలకొనే అవకాశం
- దేశాలు ముందస్తు సన్నద్ధతతో ఉండాలని డబ్ల్యూఎంఓ సూచన

3




## బీఆర్ఎస్ నేతలకు
# పొన్నం సవాల్



### ఆధారాలుంటే నిరూపించాలి

- గురుకులాల టెండర్లలో స్కాం లేదు
- మొత్తం టెండర్ల విలువ రూ.1,142 కోట్లే
- మరి రూ.2 వేల కోట్ల స్కాం జరిగిందంటే ఎలా..

హైదరాబాద్ -03 జూలై (మహాప్రభ ).
బీఆర్ఎస్ నేతలకు మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు. గురుకులాల టెండర్లలో స్కాం జరిగినట్లు ఆధారాలు ఉంటే చూపాలని మంత్రి నిలదీశారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రతిపక్ష నేతల ఆరోపణలకు ఘాటుగా స్పందించారు. గురుకులాల టెండర్లలో అవినీతి జరిగిందన్న ఆరోపణలను పూర్తిగా ఖండించిన ఆయన, మొత్తం టెండర్ల విలువ రూ.1,142 కోట్లు మాత్రమేనని, అలాంటప్పుడు రూ.2 వేల కోట్ల స్కాం జరిగిందని ఎలా చెబుతున్నారని ప్రశ్నించారు. ప్రతి టెండర్‌కు సంబంధించిన

-మిగతా 3 లో



## మళ్లీ డీలిమిటేషన్ బిల్లు..

- జూలై 20 నుంచి ఆగస్టు 13 వరకు వర్షాకాల సమావేశాలు!
- డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లులు
- మళ్లీ సభ ముందుకు అయోధ్య రామాలయ విరాళాల చోరీని లేవనెత్తనున్న విపక్షం

న్యూఢిల్లీ, -03 జూలై, (మహాప్రభ ).
ఈనెల 20 నుండి ఆగస్టు 13 వరకు జరగనున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో తీవ్ర రాజకీయ పోరు నెలకొనే అవకాశం ఉంది. నాలుగు వారాల పాటు జరిగే ఈ సమావేశాల్లో 19 సిట్టింగ్‌లు(సమావేశ రోజులు) ఉండవచ్చని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అనేక ప్రాంతీయ పార్టీలలో రాజకీయ సమీకరణాలు మారుతుండటం, ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు ప్రతిపక్షాలు దూకుడుగా సిద్ధమవుతుండడంతో ఈ సమావేశాలు అత్యంత వాడీవేడిగా సాగే అవకాశం ఉంది. సమావేశాలు ప్రారంభమయ్యే ముందే శివసేన(షిండే వర్గం)లో చేరిన ఆరుగురు శివసేన(యూబీటీ) ఎంపీలు, 20

-మిగతా 3 లో



## మిస్టర్ జూపల్లి
# రాజీనామా చేయండి

- భూములు లాక్కుంటున్న సర్కారుకు గుణపాఠం తప్పదు
- ఎస్సీ, ఎస్టీల అసైన్డ్ భూములపైనే అప్రమత్తంగా ఉండాలి
- ఓట్ల తొలగింపు కుట్రలను తిప్పికొట్టాలి
- పార్టీ నేతలకు మాజీ మంత్రి హరీశ్ రావు హితవు

హైదరాబాద్ -03 జూలై, (మహాప్రభ ).
ఓట్ల తొలగింపు కుట్రలను తిప్పికొట్టాలని, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని, సంగారెడ్డిలో ఎస్సీ ఎస్టీల అసైన్డ్ భూములను లాక్కుంటున్న కాంగ్రెస్ సర్కారుకు తగిన గుణపాఠం తప్పదని మాజీ మంత్రి హరీశ్ రావు హెచ్చరించారు. సంగారెడ్డి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం, సభ్యత్వ నమోదు అవగాహన కార్యక్రమంలో హరీశ్ రావు పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, మంత్రుల అబద్ధాలను ఎండగట్టారు. జూపల్లి కృష్ణారావు మళ్లీ ప్రెస్ మీట్ పెట్టారు. నిన్న వాళ్లు గోల్ కొడదాం అనుకుంటే సెల్ఫ్ గోల్ అయ్యిందని హరీశ్ రావు ఎద్దేవా చేశారు.

-మిగతా 3 లో

# 5వేల పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్


**సివిల్, సివిల్ ఎస్సై ఏఆర్ కానిస్టేబుల్ పోస్టులకు త్వరలోనే నోటిఫికేషన్**

హైదరాబాద్ -03 జూలై (మహాప్రభ ).
రాష్ట్రంలో పోలీసు శాఖలో ఖాళీగా ఉన్న ఐదువేల పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. డైరెక్ట్ రిక్రూట్మెంట్ పద్ధతిలో ఈ పోస్టులను నింపేందుకు అనుమతిస్తూ ఆర్థికశాఖ ప్రత్యేక కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు జారీచేశారు. ఐదువేల పోస్టుల్లో 3,697 సివిల్ కానిస్టేబుల్, 1,052 ఏఆర్ కానిస్టేబుల్, 148 సివిల్ ఎస్సై పోస్టులు ఉన్నాయి. వీలైనంత త్వరగా

-మిగతా 3 లో



## అయోధ్యలో విరాళాల చోరీ దురదృష్టకరం: ఆర్ఎస్ఎస్



**న్యూఢిల్లీ -03 జూలై, (మహాప్రభ ).**
అయోధ్యలోని రామాలయంలో విరాళాలను చోరీ చేసిన ఘటనపై రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ జనరల్ సెక్రటరీ దత్తాత్రేయ హోస్‌బలే స్పందించారు. ఆ ఘటన దురదృష్టకరమైందన్నారు. హిందూ వర్గ ప్రజలు సంయనంతో ఉండాలని, క్లిష్ట పరిస్థితుల్లో ఓపికతో ఉండాలని కోరారు. రామ్‌లల్లా గుడిలోని హుండీ బాక్సుల నుంచి చోరీ జరగడం దురదృష్టకరమని, ఆ ఘటన రాముడి భక్తులను, యావత్ సమాజ మనోభావాలను, భక్తిని గాయపరిచాయన్నారు. ఆ ఘటన తీవ్రంగా బాధపెట్టినట్లు ఆయన చెప్పారు. దర్యాప్తులో దోషులుగా తేలిన వారిని కఠినంగా శిక్షించాలని హోస్‌బలే కోరారు. ఈ ఘటన ఆధారంగా హిందూ వ్యతిరేక శక్తులు.. హిందూ ధర్మాన్ని కించపరిచేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆయన విమర్శించారు. ఆ కుట్రలను ఛేధించేందుకు హిందూ సమాజం ఓపికతో ఉండాలని అన్నారు.

## సీఎం విజయ్, త్రిషలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే అరెస్ట్



**న్యూఢిల్లీ -03 జూలై, (మహాప్రభ ).**
టీవీకే చీఫ్, ముఖ్యమంత్రి సి.జోసెఫ్ విజయ్, సినీ నటి త్రిషపై ఓ బహిరంగ కార్యక్రమంలో అనుచిత వ్యాఖ్యలు చేసిన డీఎంకే ఎమ్మెల్యే, మాజీ మంత్రి అనితా ఆర్. రాధాకృష్ణన్ తమిళనాడు పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. స్థానిక టీవీకే కార్యకర్తలు దాఖలు చేసిన ఫిర్యాదు మేరకు పరువు నష్టం, ఘర్షణను ప్రేరేపించడం వంటి ఆరోపణలపై పోలీసులు అతనిపై కేసు నమోదు చేశారు. హైకోర్టు అతనికి ముందస్తు బెయిల్ మంజూరు చేయడానికి నిరాకరించిన వెంటనే పోలీసులు రాధాకృష్ణన్‌ను అరెస్టు చేశారు.వివరాల్లోకి వెళ్తే..మాజీ ముఖ్యమంత్రి ఎం. కరుణానిధి జయంతి ఉత్సవాల సందర్భంగా జూన్ 20న తిరుచెందూర్ సమీపంలోని ఆత్తూర్‌లో జరిగిన బహిరంగ సభలో రాధాకృష్ణన్ ముఖ్యమంత్రిని విమర్శిస్తూ తీవ్రమైన వ్యక్తిగతంగా దూషించడమే కాకుండా ఎగతాళి వ్యాఖ్యలు చేస్తూ ప్రసంగించారు. విజయ్ రూపాన్ని, అలాగే ఆయన సినీ పరిశ్రమ నుంచి రాజకీయాల్లోకి మారడాన్ని ఎగతాళి చేస్తూ రాధాకృష్ణన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. శాంతిభద్రతలపై అసెంబ్లీలో జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంట్లో నటితో సంతోషంగా ఉండే విజయ్ ఇప్పుడు అసెంబ్లీ అనే ఊబిలో చిక్కుపోయి నలువైపులా ఇరుక్కుపోయాననే మానసిక ఆందోళనలో ఉన్నారని వ్యాఖ్యానించారు. సినిమా షూటింగ్‌లు వేరు రాష్ట్ర పాలన వేరన్నారు. అక్కడితో ఆగకుండా నేను ఒక వ్యాపారిని. ఒక వ్యక్తి దుకాణంలోకి వచ్చినప్పుడు అతను కొనడానికి వచ్చాడా లేక అప్పు తీసుకోవడానికి వచ్చాడా అనేది నేను వారి ముఖం చూసి చెప్పగలనని రాధాకృష్ణన్ అన్నారు. అదేవిధంగా తెలుసు. అదేవిధంగా అసెంబ్లీలో సీఎం విజయ్ ముఖంలో కనిపిస్తున్న గందరగోళాన్ని చూస్తే అనవసరంగా రాజకీయాల్లోకి వచ్చాను. తనకు ఎవరైనా సహాయం చేస్తే బాగుండు అన్నట్లుగా తన ప్రవర్తన కనిపించిందని వ్యంగ్యంగా అన్నారు. కాగా, ఎమ్మెల్యే అరెస్ట్‌పై డీఎంకే మండి పడింది. ప్రతిపక్షంపై రాష్ట్ర ప్రభుత్వం అణచివేత వ్యూహాలను ఉపయోగిస్తోందని డీఎంకే ఎంపీ కనిమొళి ఆరోపించారు. ఈ చర్యను నిరంకుశ ప్రభుత్వం ఎక్స్ వేదిగా విమర్శించారు. డీఎంకే ఇటువంటి అణచివేత వ్యూహాలకు ఎప్పటికీ తలొగ్గదనిని ఆమె స్పష్టం చేశారు.

## జాతీయ చలనచిత్ర పురస్కారాల ప్రకటన వాయిదా..!




**న్యూఢిల్లీ -03 జూలై, (మహాప్రభ )..**
భారతీయ చలనచిత్ర రంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన '72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల' ప్రకటన వాయిదా పడినట్టు సమాచారం. కేంద్ర ప్రభుత్వం ఈ అవార్డులను ఈరోజే ప్రకటించనుందని పెద్ద ఎత్తున వార్తలు వచ్చాయి. విజేతల జాబితా కోసం ఎదురు చూసిన ప్రేక్షకులు, సినీ పరిశ్రమ వర్గాలకు తీవ్ర నిరాశే ఎదురైంది. ముఖ్యంగా ఉత్తమ నటుడు, ఉత్తమ నటి, ఉత్తమ చిత్రం వంటి ప్రధాన పురస్కారాలు ఎవరికి దక్కుతాయనే అంశంపై సోషల్ మీడియాలో నెటిజన్లు జోరుగా చర్చించుకున్నారు. అయితే, నేషనల్ ఫిలిం అవార్డ్సును ఈరోజు ప్రకటించడం లేదని ప్రభుత్వ వర్గాలు తెలిపినట్టు జాతీయ మీడియా కథనాలు ప్రసారం చేస్తోంది. అవార్డుల ప్రకటనను వచ్చే వారానికి వాయిదా వేసినట్లు తెలుస్తోంది. పురస్కారాల ప్రకటన తేదీని త్వరలోనే అధికారికంగా వెల్లడిస్తారని మీడియా సమాచారం. జూరీ సభ్యుల తుది నిర్ణయం అనంతరం పూర్తి వివరాలతో కూడిన అధికారిక ప్రకటన వెలువడనుందని తెలుస్తోంది. అయితే ఈ వాయిదాకు గల కారణాలు మాత్రం తెలియరాలేదు.

# పిల్లలపై ఇన్‌స్టాగ్రామ్‌లో అభ్యంతరకర యాడ్స్..

### మెటాకు కేంద్రం సమన్లు

**న్యూఢిల్లీ -03 జూలై, (మహాప్రభ ).**
పిల్లలపై అభ్యంతరకర యాడ్స్ ప్రసారం చేస్తున్న సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఇన్‌స్టాగ్రామ్‌పై కేంద్రం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇన్‌స్టాగ్రామ్ యాజమాన్య సంస్థ మెటాకు నోటీసులు జారీ చేయాలని నిర్ణయించింది. ఈ అంశంలో మెటాకు సమన్లు జారీ చేయాల్సిందిగా కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార, సాంకేతిక శాఖ అధికారులను ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ శుక్రవారం ఆదేశించారు. పిల్లలపై లైంగిక వేధింపులను ప్రోత్సహించేలా ఇన్‌స్టాగ్రామ్ యాడ్స్ ఉన్నాయంటూ వచ్చిన ఆరోపణలపై వివరణ ఇవ్వాలని కోరుతూ మెటాకు నోటీసులు జారీ చేయాలని కేంద్రం నిర్ణయించింది.ఈ అంశంపై బీబీసీ ఒక ప్రత్యేక కథనాన్ని ప్రచురించిన సంగతి తెలిసిందే.




ఇన్‌స్టాగ్రామ్.. ఇండియాలో పిల్లలపై లైంగిక వేధింపుల్ని ప్రచారం చేసే సాధనంగా మారిందని బీబీసీ తన కథనంలో ఆరోపించింది. యాడ్స్ ప్రసారం చేయడమే కాకుండా, రేప్ వీడియో, చైల్డ్ వీడియో అంటూ ప్రచారం కూడా చేస్తున్నట్లు పేర్కొంది. ఈ యాడ్స్‌కు సంబంధించిన వీడియోలు టెలిగ్రామ్‌లో ప్లే అవుతున్నాయి. ఇందుకు టెలిగ్రాం యూజర్లు తమ ఫాలోవర్లకు రూ.99లకు విక్రయిస్తున్నారు. పైగా ఈ యాడ్స్.. ఇన్‌స్టాగ్రామ్‌కు చెందిన మోడరేషన్ టెక్నాలజీ ఆమోదం పొందిన తర్వాతనే ప్రసారమవుతాయని తెలిపింది. అంటే, ఉద్దేశపూర్వకంగానే ఇన్‌స్టాగ్రామ్ వీటిని ప్రసారం చేస్తున్నట్లు బీబీసీ వివరించింది. దీనిపై గంటల వ్యవధిలోనే కేంద్రం స్పందించింది. మెటాకు సమన్లు జారీ చేయాలని నిర్ణయించింది. దీనిపై స్పందించిన మెటా.. కమ్యూనిటీ గైడ్‌లైన్స్ ప్రకారమే తమ ప్రకటనలు ఉన్నట్లు తెలిపింది. వారం వ్యవధిలో మెటాకు కేంద్రం నోటీసులు జారీ చేయడం ఇది రెండోసారి. మెటాకు చెందిన వాట్సాప్‌లో యూజర్ ఐడీ ఫీచర్‌కు సంబంధించి గత బుధవారం కూడా కేంద్రం నోటీసులు జారీ చేసింది. దీనిపై వివరణ ఇవ్వాలని ఆదేశించింది. మెటాతోపాటు టెలిగ్రామ్‌కు కూడా నోటీసులు ఇచ్చింది. ఈ నోటీసులపై వాట్సాప్ స్పందించింది. యూజర్ల భద్రతకు, స్కాంలు, మోసాలకు వ్యతిరేకంగా కట్టుబడి ఉన్నామని ప్రకటించింది.

# బలూచిస్తాన్‌లో లోయలో పడ్డ బస్సు..

### 40 మంది మృతి..
### 8 మందికి గాయాలు

**న్యూఢిల్లీ -03 జూలై, (మహాప్రభ ).**
పాకిస్తాన్‌లోని బలూచిస్తాన్ ప్రావిన్స్‌లో ఘోర బస్సు ప్రమాదం జరిగింది. అధిక ప్రయాణికులతో వెళ్తున్న ఒక బస్సు లోయలో పడటంతో దాదాపు 40 మంది మరణించారు. మరో 8 మంది గాయపడ్డారు. ఈ ఘటన బలూచిస్తాన్ ప్రావిన్స్‌లోని, షెరాణి-ఝోబ్ హైవేపై, దానాసర్ ప్రాంతంలో శుక్రవారం జరిగింది. బస్సు క్వెట్టా నుంచి ఇస్లామాబాద్ వెళ్తుండగా పర్వతాలు కలిగిన రోడ్డులో ప్రమాదం జరిగింది. స్థానిక మీడియా కథనం ప్రకారం.. ఒక బస్సు కెపాసిటీకి మించి ప్రయాణికుల్ని ఎక్కించుకుని హైవేపై వెళ్తోంది. ఇది సరిహద్దు ప్రాంతాలైన బలూచిస్తాన్, ఖైబర్ పక్తుంఖ్వాలను కలిపే రోడ్డు.అయితే, ఈ రోడ్డు చాలా ప్రమాదకరం. పర్వత ప్రాంతం కావడం, రోడ్డు మార్గం సరిగ్గా లేకపోవడం వల్ల అక్కడ అత్యంత



ప్రమాదకరమైన రోడ్లలో ఒకటిగా నిలిచింది. అలాంటి ప్రదేశంలో పర్వత మార్గంలో వెళ్తున్న బస్సు ప్రమాదవశాత్తు లోయలోకి పడిపోయింది. ఈ ఘటనలో 40 మంది ప్రయాణికులు మరణించగా, మరో 8 మంది గాయపడ్డారు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసుల, రెస్క్యూ, వైద్య బృందాలు అక్కడికి చేరుకున్నాయి. సహాయక చర్యలు ప్రారంభించాయి. బస్సు శిథిలాల నుంచి 40 మంది మృతదేహాల్ని వెలికితీశారు. గాయపడ్డవారిని స్థానిక ఝోబ్ పట్టణంలోని ఆస్పత్రులకు చికిత్స కోసం తరలించారు. చుట్టుపక్కల ప్రాంతాల్లోని సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. ప్రమాద స్థలంలో అంబులెన్స్‌లు, ఎమర్జెన్సీ వైద్యబృందం, లైట్ ట్రాన్స్‌పోర్ట్ వెహికిల్స్‌ను అధికారులు సిద్ధం చేశారు. అయితే, పర్వత ప్రాంతం, పెద్ద లోయ కావడం వల్ల సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. ఈ అంశంపై షెరాణి డిప్యూటీ కమిషనర్ హజ్రత్ మాట్లాడారు. గాయపడిన వారిని స్థానిక ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. బస్సు మొదట 36 మందితోనే బయల్దేరిందని, అయితే, మార్గమధ్యలో మరికొందరు ప్రయాణికుల్ని ఎక్కించుకుందన్నారు. అందువల్లే బాధితుల సంఖ్య ఎక్కువగా ఉందని తెలిపారు. ఘటనపై దర్యాప్తు జరుపుతున్నామన్నారు. రోడ్డు భద్రతా ప్రమాణాలు సరిగ్గా లేకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

# భక్తి, శ్రద్ధల మధ్య అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం..

### మంచు లింగానికి తొలి హారతి

**న్యూఢిల్లీ -03 జూలై, (మహాప్రభ ).**
హిందూ భక్తులు ఎదురుచూసిన అమర్‌నాథ్ యాత్ర శుక్రవారం ప్రారంభమైంది. 'భం భం భోలే', 'హర హర మహాదేవ్' అంటూ భక్తి నినాదాల మధ్య, భారీ భద్రత మధ్య ఘనంగా యాత్ర ప్రారంభమైంది. అమర్‌నాథ్ గుహలోని మంచు లింగానికి తొలి హారతి నిర్వహించారు. ఈ గుహకు జమ్మూ నుంచి మొదటి భక్తుల బృందాన్ని జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా జెండా ఊపి ప్రారంభించారు. జూలై 3న ప్రారంభమైన ఈ యాత్ర 57 రోజులపాటు సాగుతుంది. రక్షా బంధన్ రోజైన ఆగష్టు 28న యాత్ర పూర్తవుతుంది.భక్తుల భద్రత దృష్ట్యా, ఉగ్రదాడుల ముప్పు నేపథ్యంలో అధికారులు అమర్‌నాథ్ యాత్ర



కోసం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. యాత్ర సాగే మార్గంలో భారీగా భద్రతా దళాలు మోహరించాయి. సీఆర్పీఎఫ్, జమ్మూ కాశ్మీర్ పోలీస్, ఇండియన్ ఆర్మీతోపాటు వివిధ బలగాలు ఇక్కడ భద్రత కల్పిస్న్?న్నాయి. సీసీటీవీ కెమెరాలు, డ్రోన్లతో నిరంతరం భద్రతను పర్యవేక్షిస్తున్నారు. భక్తులు అమితమైన ఉత్సాహం, భక్తి పారవశ్యాల మధ్య మంచు లింగాన్ని దర్శించుకునేందుకు ముందుకు సాగుతున్నారు. హిందూ విశ్వాసాల ప్రకారం ఆషాఢం, శ్రావణం (జూలై, ఆగష్టు) నెలల్లో అత్యంత భక్తి శ్రద్ధల మధ్య ఈ యాత్ర నిర్వహిస్తారు. ఈ రెండు నెలల కాలంలో వేలాది మంది భక్తులు మంచు లింగాన్ని దర్శించుకుంటారు. యాత్ర ప్రారంభమైన సందర్భంగా ప్రధాని మోదీ భక్తులకు లేఖ రాశారు. ఇది దేశంలోని అత్యంత పవిత్రమైన యాత్రలలో ఒక్కటి అన్నారు. ఈ యాత్ర భక్తి, ఏకత్వం, శ్రద్ధకు ప్రతీకగా మోదీ పేర్కొన్నారు. ఈ యాత్ర చేసే భక్తులు ఐదు సంకల్పాల్ని పాటించాలన్నారు. అవి. యాత్ర పరిసర మార్గాల్లో పరిశుభ్రతను కాపాడటం, ట్రాఫిక్ రూల్స్, సెక్యూరిటీ రూల్స్ పాటించడం, దేశీయ ఉత్పత్తులనే వాడటం, యాత్ర తర్వాత తల్లి పేరుతో ఒక మొక్క నాటడం, దేశానికే మొదటి ప్రాధాన్యం అనే అంశాన్ని పాటించడం అంటూ మోదీ పేర్కొన్నారు.

# గర్భిణి అయిన భార్యను హత్య చేసిన భర్త..

### శిక్షను జీవిత ఖైదు నుంచి ఏడేళ్లకు తగ్గించిన హైకోర్టు

**న్యూఢిల్లీ -03 జూలై, (మహాప్రభ ).**
గర్భిణి అయిన భార్యను హత్య చేసిన భర్తకు ఊరటనిచ్చేలా మధ్యప్రదేశ్ హైకోర్టు తీర్పునిచ్చింది. అతడికి విధించిన జీవిత ఖైదు శిక్షను ఏడేళ్లకు తగ్గిస్తూ ఆదేశాలు జారీ చేసింది. భార్య రెచ్చగొట్టడం వల్లే, భర్త అనుకోకుండా ఈ దాడి చేశాడని కోర్టు వ్యాఖ్యానించింది. ఈ తీర్పు ఇటీవల వెలువడింది. జస్టిస్ వివేక్ అగర్వాల్, జస్టిస్ అవనింద్ర కుమార్ సింగ్ ఆధ్వర్యంలోని మధ్యప్రదేశ్ హైకోర్టు బెంచ్ ఈ తీర్పు వెల్లడించింది. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలివి.చింద్వారా పరిధిలోని చౌరాయి బ్లాక్‌లో ఉండే శివ కహార్ అనే వ్యక్తి 2021, సెప్టెంబర్ 18న తన భార్య కిరణ్‌ను హత్య చేశాడు. ఈ సమయంలో ఆమె ఏడు నెలల గర్భిణి. హత్య జరిగే రోజున




భార్యాభర్తలు శివ, కిరణ్ మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. భర్త ఏ పని చేయకుండా ఉన్నాడని భార్య నిందించింది. ఈ క్రమంలో ఇద్దరి మధ్యా జరిగిన వాగ్వాదంలో భార్య.. 'నాకు నీలాంటి భర్తలు వేలమంది ఉంటారు' అంటూ వ్యాఖ్యానించింది. దీంతో ఆవేశానికి లోనైన శివ కహార్.. కిరణ్‌పై రాయితో దాడి చేశాడు. తీవ్ర గాయాలపాలైన భార్య కిరణ్ అక్కడికక్కడే మరణించింది. ఆమె హత్య అనంతరం శివ.. కిరణ్ తల్లిదండ్రులకు, పోలీసులకు ఫోన్ చేసి విషయం చెప్పాడు. దీంతో పోలీసులు నిందితుడు శివను అదుపులోకి తీసుకున్నారు. దీనిపై చింద్వారా జిల్లా కోర్టులో విచారణ జరిగింది. నిందితుడి నేరాన్ని గుర్తించిన కోర్టు.. అతడికి జీవిత ఖైదు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది. ఈ తీర్పును వ్యతిరేకిస్తూ నిందితుడు శివ మధ్యప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించాడు. దీనిపై విచారించిన కోర్టు శివకు విధించిన జీవిత ఖైదును ఏడేళ్ల కారాగార శిక్షకు తగ్గిస్తూ తాజాగా తీర్పునిచ్చింది. ఈ సందర్భంగా కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. నిందితుడు ఉద్దేశపూర్వకంగా, ముందస్తు ప్రణాళిక ప్రకారం ఆమెను హత్య చేయలేదని తెలిపింది. భార్య రెచ్చగొట్టే మాటలవల్లే ఆవేశంలో హత్యకు పాల్పడ్డాడని, అందువల్ల అతడికి జీవిత ఖైదు విధించడం సరికాదని కోర్టు అభిప్రాయపడింది. దీంతో అతడి శిక్షను తగ్గిస్తున్నట్లు కోర్టు పేర్కొంది.

# రూ.3 కోట్లకు ఈడీ విమానం కొనుగోలు

**న్యూఢిల్లీ -03 జూలై, (మహాప్రభ ).**
దేశంలోనే తొలిసారిగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) స్వాధీనం చేసుకున్న ఓ విమానాన్ని ఈ-వేలం ద్వారా విక్రయించింది. హైదరాబాద్ జోనల్ ఈడీ స్వాధీనం చేసుకున్న హాకర్ 800A విమానాన్ని విక్రయించేందుకు ఈ నెల 1న ఎంఎస్‌టీసీ ద్వారా ఆక్షన్ నిర్వహించగా.. రూ.3 కోట్లకు అమ్ముడుపోవడం విశేషం.హాకర్ 800A విమానం అనేది అంతకుముందు ఫాల్కన్ పోంజీ కేసు ప్రధాన




నిందితుడు అమర్‌దీప్ కుమార్‌కు చెందినది. అయితే అమర్‌దీప్ నకిలీ ఇన్వాయిస్ డిస్కౌంటింగ్ పేరుతో రూ.792 కోట్ల మోసానికి పాల్పడినట్టు ఈడీ తేల్చింది. దర్యాప్తులో భాగంగా ఈ విమానాన్ని గత మార్చి 7న ఈడీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత.. చట్టపరమైన ప్రక్రియ ద్వారా, పీఎంఎల్ఏ అడ్జుడికేటింగ్ అథారిటీ అనుమతితో దీనిని ఈ-వేలంలో రూ.3 కోట్లకు విక్రయించారు.

# తెలుగు రాష్ట్రాల ప్రజలకు అలర్ట్

మొదటి తరువాయి

తెలంగాణ వ్యాప్తంగా జులై 9 వరకు విడతల వారీగా వర్షాలు కొనసాగుతాయని వాతావరణ కేంద్రం తెలిపింది. ముఖ్యంగా రాష్ట్రంలోని ఉత్తర జిల్లాలపై వీటి ప్రభావం ఎక్కువగా ఉండనుంది. జులై 3 - 4: ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. జులై 4 - 5 ఉత్తర జిల్లాల్లో భారీ వర్షాలతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. జులై 5 - 9: రాష్ట్రవ్యాప్తంగా దాదాపు అన్ని జిల్లాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు నిరంతరాయంగా కురుస్తూనే ఉంటాయి.
ఆంధ్రప్రదేశ్ వాతావరణ సూచన: ఏపీలోని ఉత్తర కోస్తా, యానాం, దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో రాబోయే 7 రోజుల పాటు వాతావరణంలో తీవ్ర మార్పులు ఉంటాయి. కోస్తాంధ్రలోని కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వర్షంతో పాటు గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో బలమైన వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని అధికారులు తెలిపారు. అయితే, రాబోయే ఐదు రోజుల పాటు గరిష్ట ఉష్ణోగ్రతలో ఎలాంటి పెద్ద మార్పులు ఉండబోవని వాతావరణ శాఖ స్పష్టం చేసింది.
రైతులు, ప్రయాణికులకు హెచ్చరిక: తీవ్రమైన ఉరుములు, మెరుపులు, ఈదురు గాలుల కారణంగా చేతికి వచ్చే దశలో ఉన్న పంటలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. బలహీనంగా ఉన్న తాత్కాలిక నిర్మాణాలు, హోర్డింగ్‌లు కూలిపోయే అవకాశం ఉన్నందున ప్రయాణికులు, బహిరంగ ప్రదేశాల్లో ఉండేవారు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా రైతులు పొలం పనుల సమయంలో చెట్ల కింద ఆశ్రయం పొందవద్దని వాతావరణ శాఖ అధికారులు సూచించారు.

# ఖమేనీ అంత్యక్రియలు ప్రారంభం..


- అంతిమ వీడ్కోలుకు ఏర్పాట్లు
- టెహ్రాన్‌కు చేరిన అయతొల్లా ఖమేనీ భౌతిక కాయం
- నేడు, రేపు ప్రజల సందర్శనకు అనుమతి
- 6న అంతిమ యాత్ర..9న ఖననం
- తండ్రి అంత్యక్రియలకు మొజ్తాబా దూరం?



టెహ్రాన్
అమెరికా దాడిలో మరణించిన ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీకి అంతిమ వీడ్కోలు పలికేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆయన మృతదేహం టెహ్రాన్‌కు చేరుకుంది. అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించేందుకు ఇరాన్ ప్రభుత్వం సర్వం సిద్ధం చేసింది. ఖమేనీ మరణించిన ప్రదేశానికి సమీపంలో ప్రసిద్ధ 'ఇమామ్ ఖొమేనీ హుస్సేనియా' వేదికగా ఈ అంత్యక్రియల క్రతువు జరగనుంది. ఇరాన్ సంప్రదాయాల ప్రకారం దాదాపు మూడు నుంచి నాలుగు రోజుల పాటు ఈ కార్యక్రమాలు కొనసాగనున్నాయి. 4, 5 తేదీలలో (నేడు, రేపు) టెహ్రాన్‌లో రెండు రోజుల పాటు ప్రజల సందర్శనకు అవకాశం కల్పించనున్నారు. నేటి ఉదయం నుంచి ప్రజలు నివాళు లర్పించేందుకు అనుమతిస్తారు. ఇక రేపు ఉదయం ప్రార్థనలు నిర్వహిస్తారు. 6న అంతిమ యాత్ర నిర్వహించనున్నట్టు అధికారులు వెల్లడించారు. ఇక ఖమేనీ పార్థివ దేహాన్ని ఆయన సొంత పట్టణం మషాద్‌లో ఈనెల 9న ఖననం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి దాదాపు రెండు కోట్ల మంది వరకు ప్రజలు హాజరయ్యే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో టెహ్రాన్ నగరంలో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈ అంతిమ వీడ్కోలు కార్యక్రమానికి ఇరాన్ ప్రభుత్వ, సైనిక ఉన్నతా ధికారులు భారీగా హాజరవుతున్నారు. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) కమాండ్ ఇన్ చీఫ్ అహ్మద్ వాహిదితో పాటు పలువురు కీలక దౌత్యవేత్తలు, సైనిక ప్రముఖులు ఖమేనీ భౌతిక కాయానికి నివాళులర్పించారు. ఖమేనీ అంత్యక్రియలకు ఆయన కుమారుడు, ప్రస్తుత ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ హాజరయ్యే పరిస్థితులు కనిపించడం లేవు. ఆయన తన తండ్రి అంత్యక్రియలకు ప్రత్యక్ష?ంగా హాజరు కాకపోవచ్చని ఇరాన్ వర్గాలు తెలిపాయి. అయితే ఇజ్రాయిల్ నుంచి ముప్పు ఉందన్న కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్టు వివరించాయి. ఖమేనీ అంత్యక్రియల కార్యక్రమానికి భారత్? తరపున బీహార్ గవర్నర్, లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డ్) సయ్యద్ అతా హస్నైన్, విదేశాంగ శాఖ సహాయ మంత్రి పవిత్ర మార్గెరిటా పాల్గొన్నారు.

# జూలై-సెప్టెంబర్ మధ్య ఎల్ నినో ఉధృతం..

-ఐక్యరాజ్యసమితి హెచ్చరిక
-వాతావరణ పరిస్థితుల్లో తీవ్ర మార్పులు ఉండొచ్చని అంచనా




న్యూఢిల్లీ
జూలై నుంచి సెప్టెంబర్ మధ్య ఎల్ నినో తీవ్రస్థాయికి చేరుకుంటుందని, దీనివల్ల తీవ్ర వాతావరణ పరిస్థితులు తలెత్తే అవకాశాలు మరింత పెరుగుతాయని ఐక్యరాజ్యసమితికి చెందిన వాతావరణ, శీతోష్ణస్థితి సంస్థ శుక్రవారం హెచ్చరించింది. ఎల్ నినో ఇప్పటికే ప్రారంభమైనదని, రాబోయే నెలల్లో ఇది వేగంగా బలపడుతుందని, అందువల్ల దేశాలు దీని ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ప్రపంచ వాతావరణ సంస్థ(డబ్ల్యూఎంవో) పేర్కొన్నది. అనేక ప్రాంతాల్లో కరువు, భారీ వర్షాలు, భూభాగాల్లో వడగాల్పులు, సముద్రాల్లో ఉష్ణ తరంగాల ముప్పు మరింత పెరుగుతుందని తెలిపింది.డబ్ల్యూఎంవో ఎల్ నినో ఘటనలను బలహీన, మోస్తరు, బలమైన, అత్యంత బలమైన అనే నాలుగు స్థాయిలుగా వర్గీకరించింది. ప్రస్తుతం ఇది మూడో అత్యున్నత స్థాయికి చేరుకొనే అవకాశమున్నదని తెలిపింది. జెనీవా కేంద్రంగా పనిచేస్తున్న ఈ సంస్థ తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరార్ధ గోళంలో శరదృతువు సమయంలో ఎల్ నినో మరింత బలపడుతుందని, దాని ప్రభావం ప్రపంచంలోని అనేక ప్రాంతాలకు విస్తరిస్తుందని అంచనా. అదే సమయంలో భూమధ్యరేఖ అట్లాంటిక్ మహాసముద్ర ప్రాంతం సాధారణం కంటే ఎక్కువ వేడిగా ఉండే అవకాశం ఉన్నది. జూలై నుంచి సెప్టెంబర్ మధ్య 60 డిగ్రీల దక్షిణ అక్షాంశం నుంచి 60 డిగ్రీల ఉత్తర అక్షాంశం వరకు ఉన్న భూభాగాల్లో అంటే ధ్రువ ప్రాంతాలను మినహాయించి దాదాపు అన్ని జనావాస ప్రాంతాల్లో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలు అత్యధికంగా ఉన్నాయని అంచనా. జూలై నుంచి సెప్టెంబర్ వరకు వర్షపాతం అంచనాలు కూడా ఎల్ నినో బలపడే పరిస్థితులకు అనుగుణంగానే ఉన్నాయి. అమెరికా నైరుతి ప్రాంతాల్లో ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది.

# బీఆర్ఎస్ నేతలకు పొన్నం సవాల్

మొదటి తరువాయి

పత్రాలు అందుబాటులో ఉన్నాయని, ఆరోపణలు చేసే వారు ఆధారాలతో నిరూపించాలని సవాల్ విసిరారు. నిన్న గన్‌పార్క్ గోషామహల్, మలక్‌పేట ప్రాంతాల్లో ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం ఉందని ముందుగానే చెప్పామని మంత్రి తెలిపారు. హరీశ్ రావు ఫోన్ లిఫ్ట్ చేయలేదని చెబుతున్నారని, అయితే వారి వైపు నుంచి చేసిన ఫోన్ కాల్స్‌కు స్పందించారా అని ఎదురు ప్రశ్నించారు. పోలీసులతో అరెస్టులు చేయించేంత పిరికివాళ్లు తాము కాదని, తమకు ప్రజల్లో విశ్వసనీయత ఉందని మంత్రి స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నప్పుడు కూడా ప్రజా సమస్యలపై ప్రతిపక్షంగా పోరాడిన చరిత్ర తమదేనని చెప్పారు. తాను, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఇద్దరూ కింది స్థాయి నుంచి ఎదిగిన నాయకులమని, తమ గురించి తెలియకుండా కొందరు చెప్పిన మాటలు నమ్మి విమర్శలు చేయడం సరికాదన్నారు. పదేళ్లుగా లబ్ధి పొందిన కొందరి మాటలు విని నిరాధార ఆరోపణలు చేయవద్దని హితవు పలికారు. గురుకులాల వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు సెంట్రలైజేషన్ చేపట్టామని, విద్యార్థుల ప్రయోజనాలే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# 5వేల పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్

మొదటి తరువాయి

నోటిఫికేషన్ ఇచ్చి రిక్రూట్మెంట్ షెడ్యూల్ను విడుదల చేయాలని టీఎస్ఎల్పీఆర్బీని ప్రభుత్వం ఆదేశించింది. ఇందుకు అవసరమైన స్థానిక కేడర్ల వారీగా వివరాలు, రోస్టర్ పాయింట్లు, విద్యార్హతలు తదితర పూర్తి సమాచారాన్ని వెంటనే బోర్డుకు అందజేయాలని హోంశాఖ ముఖ్య కార్యదర్శి, డీజీపీని ప్రభుత్వం ఆదేశించింది. నిబంధనల్లో ఏమైనా మార్పులు అవసరమైతే హోంశాఖ ఉత్తర్వుల ప్రకారం తగిన సవరణలు చేసుకోవచ్చని జీవోలో స్పష్టం చేసింది.
విభాగాల వారీగా పోస్టులు
ప్రభుత్వం భర్తీ చేయనున్న వాటిలో.. ఎస్సై(సివిల్) 148, ఎస్సై(ఏఆర్) 12, రిజర్వ్ ఎస్సై(టీఎస్ఎస్పీ) 3, ఎస్సై(ఎస్ఏఆర్ సీపీఎల్) 14, ఎస్సై(ఎఫెక్ట్) 23, కానిస్టేబుల్(సివిల్) 3,697, కానిస్టేబుల్(ఏఆర్) 1,052, కానిస్టేబుల్(ఎస్ఏఆర్ సీపీఎల్) 24, కానిస్టేబుల్(డ్రైవర్ పీటీవో) 20, కానిస్టేబుల్(మెకానిక్ పీటీవో) ఏడు చొప్పున మొత్తం ఐదువేల పోస్టులు ఉన్నాయి.

# భారత్ చమురు దిగుమతుల్లో రష్యాదే పైచేయి

- జూన్‌లో 52 శాతం వాటా మాస్కోదే
- రికార్డు స్థాయిలో రోజుకు 26 లక్షల బ్యారెళ్లు
- ఇరాక్ నుంచి భారీగా తగ్గిన సరఫరా
- ఇరాన్ చమురు పునరాగమనం ఇప్పట్లో కష్టమే

**భారత ఇంధన భద్రతలో రష్యా ప్రాధాన్యం మరింత పెరిగింది. జూన్‌లో భారత్ దిగుమతి చేసుకున్న మొత్తం ముడి చమురులో తొలిసారిగా సగానికి పైగా (52 శాతం) రష్యా నుంచే వచ్చింది. రష్యా నుంచి రోజుకు 26 లక్షల బ్యారెళ్ల చమురు దిగుమతి చేసుకోవడం ద్వారా భారత్ కొత్త రికార్డు సృష్టించింది. మరోవైపు ధరల కారణంగా ఇరాక్ నుంచి సరఫరా భారీగా తగ్గింది. అమెరికా ఆంక్షల నేపథ్యంలో ఇరాన్ చమురు తిరిగి భారత్‌కు రావడం కూడా ఇప్పట్లో సాధ్యమయ్యే అవకాశాలు కనిపించడం లేదని మార్కెట్ విశ్లేషకులు చెప్తున్నారు.**



న్యూఢిల్లీ
జూన్‌లో భారత్ మొత్తం ముడి చమురు దిగుమతులు రోజుకు సుమారు 50 లక్షల బ్యారెళ్లకు చేరాయి. నెల పరంగా ఇది ఇప్పటివరకు నమోదైన అత్యధిక స్థాయి. ఈ మొత్తం దిగుమతుల్లో రష్యా వాటా 52 శాతానికి చేరుకుంది. అంటే భారత్ దిగుమతి చేసుకుంటున్న ప్రతి రెండు బ్యారెళ్లలో ఒకటి రష్యా నుంచే వచ్చింది. మేలో రోజుకు సుమారు 20 లక్షల బ్యారెళ్లు దిగుమతి చేసుకున్న భారత్.. జూన్‌లో దానిని 26 లక్షల బ్యారెళ్లకు పెంచింది. 2024 జులైలో నమోదైన 21 లక్షల బ్యారెళ్ల రికార్డును కూడా ఇది అధిగమించింది. ప్రపంచ మార్కెట్ విశ్లేషణ సంస్థ కెప్లర్ సీనియర్ విశ్లేషకుడు నవీన్ దాస్ ప్రకారం.. దుబాయ్, ఒమన్ గ్రేడ్ చమురుతో పోలిస్తే రష్యా యూరల్స్ క్రూడ్ తక్కువ ధరకు లభించడం భారత రిఫైనరీలను ఆకర్షిస్తోంది. అదే సమయంలో ఇరాక్ నుంచి సరఫరా తగ్గిపోవడంతో ఆ లోటును రష్యా చమురు భర్తీ చేస్తోందన్నారు. ఈ ఏడాది అమెరికా ఆంక్షల కారణంగా తలెత్తిన అంతరాయాల తర్వాత భారత రిఫైనరీలు రష్యా సరఫరా వ్యవస్థను పూర్తిగా పునరుద్ధరించుకున్నాయని ఆయన చెప్పారు. గత కొన్ని నెలలుగా పశ్చిమాసియా ఉద్రిక్తతల ప్రభావంతో గల్ఫ్ దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించి.. రష్యా చమురుపైనే భారత రిఫైనరీలు ఎక్కువగా ఆధారపడుతున్నాయని విశ్లేషకులు చెప్తున్నారు. అబుదాబికి చెందిన కమోడిటీ విశ్లేషకురాలు నటాలియా కటోనా ప్రకారం.. జూన్‌లో ప్రభుత్వ రంగ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) రోజుకు 9 లక్షల బ్యారెళ్లకు పైగా రష్యా చమురును కొనుగోలు చేసి అతిపెద్ద కొనుగోలుదారుగా నిలిచింది. దాని తర్వాత రిలయన్స్ ఇండస్ట్రీస్ జామ్‌నగర్ రిఫైనరీ రోజుకు 5 లక్షల బ్యారెళ్లకు పైగా దిగుమతి చేసుకుంది.

**ఇరాక్ 'సోమో'తో విభేదాలు**


భారత్ చమురు దిగుమతుల్లో అతిపెద్ద మార్పు ఇరాక్ విషయంలో కనిపించింది. జనవరిలో రోజుకు 10 లక్షల బ్యారెళ్లు సరఫరా చేసిన ఇరాక్.. జూన్ నాటికి కేవలం 67 వేల బ్యారెళ్లకు పడిపోయింది. ఇరాక్ ప్రభుత్వ చమురు విక్రయ సంస్థ సోమోతో ధరల విషయంలో భారత రిఫైనరీలకు విభేదాలు రావడంతో, తక్కువ ధరకు లభిస్తున్న రష్యా, వెనిజులా చమురువైపు భారత్ మొగ్గుచూపిందని నవీన్ దాస్ తెలిపారు. జూన్‌లో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) రోజుకు సుమారు 5 లక్షల బ్యారెళ్ల సరఫరాతో భారత్‌కు రెండో అతిపెద్ద చమురు సరఫరాదారుగా నిలిచింది. సౌదీ అరేబియా సరఫరా మాత్రం ఫిబ్రవరిలో రోజుకు 10 లక్షల బ్యారెళ్ల నుంచి జూన్‌లో 3.3 లక్షల బ్యారెళ్లకు పడిపోయింది.

**మళ్లీ వెనిజులా వైపు భారత్**

దాదాపు పది నెలల విరామం తర్వాత వెనిజులా మళ్లీ భారత్‌కు కీలక సరఫరాదారుగా మారింది. ఏప్రిల్ నుంచి ప్రతి నెలా 2.6 లక్షల నుంచి 2.9 లక్షల బ్యారెళ్ల చమురును భారత్ దిగుమతి చేసుకుంటోంది. ప్రస్తుత అమెరికా విధానాల ప్రకారం వెనిజులా చమురు దిగుమతులకు అవకాశం ఉండటంతో ఇది కొనసాగవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. కాగా అమెరికా ఆంక్షల సడలింపులపై చర్చలు జరుగుతున్నప్పటికీ, ఇరాన్ నుంచి భారత్‌కు ముడి చమురు సరఫరా వెంటనే పున:ప్రారంభమయ్యే అవకాశాలు లేవని విశ్లేషకులు చెప్తున్నారు. ఒకవేళ ఒప్పందం కుదిరినా భారత్‌కు చమురు చేరడానికి కనీసం మూడు నుంచి నాలుగు వారాలు పడుతుందని వారు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం భారత్‌కు రావాల్సిన ఇరాన్ చమురు నౌకలు ఏవీ లోడింగ్‌లో లేవని, ప్రయాణంలో కూడా లేవని కెప్లర్ తెలిపింది. గణనీయమైన స్థాయిలో ఇరాన్ చమురు దిగుమతులు పున:ప్రారంభం కావాలంటే ఆగస్టు తర్వాతే అవకాశం ఉంటుందని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. అయితే ముడి చమురు దిగుమతులు లేకపోయినా.. ఇరాన్ నుంచి ఎల్పీజీ (వంటగ్యాస్) సరఫరా మాత్రం కొనసాగుతోంది. జూన్‌లో భారత్ దిగుమతి చేసుకున్న 14.4 లక్షల టన్నుల ఎల్పీజీలో 62 శాతం అమెరికా నుంచే వచ్చిందని, ఇరాన్ నుంచి 1.16 లక్షల టన్నుల ఎల్పీజీ దిగుమతి అయినట్టు కెప్లర్ వెల్లడించింది.?

# కేసీఆర్ పాలనలో అప్పు రూ.8.21 లక్షల కోట్లు

- -ఈ దోపిడీకి కారణం ఆయనే
- -అసెంబ్లీకి వచ్చి సమాధానం చెప్పాల్సిందే
- -కేటీఆర్, హరీశ్‌రావు స్థాయి ఏంటి?
- -కాంగ్రెస్ అప్పు రూ.1.77 లక్షల కోట్లు
- -బీఆర్ఎస్ అప్పులు, వడ్డీలు కలిపి రూ.2.08 లక్షల కోట్లు చెల్లించాం
- -అబద్ధాలతో విషప్రచారం ఇంకెంత కాలం
- -సింగరేణి బొగ్గుపై సమగ్ర నివేదిక ఇవ్వండి
- - విజిలెన్స్ డైరెక్టర్‌కు ఉప ముఖ్యమంత్రి భట్టి ఆదేశం



-- హైదరాబాద్
బీఆర్ఎస్ హయాంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ చేసిన అప్పు రూ.8,21,651 కోట్లని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. ఈ అప్పులపై కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ దోపిడీకి కారణం ఆయనేనన్నారు. కేటీఆర్, హరీశ్‌రావు సమాధానం చెప్పడానికి వారి స్థాయి ఏంటని ప్రశ్నించారు. ఎవరు ఏంటనేది ఇప్పటికే ప్రజలు నిర్ణయించారనీ, స్థాయి అనేది పుట్టుకను బట్టి రాదనీ, ప్రజాజీవితంలో పోషించే పాత్రను బట్టి వస్తుందని అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పదేండ్లపాటు అధికారంలో ఉండి, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్, హరీశ్‌రావు అప్పులపై అబద్ధ పు ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శిం చారు. 2014 నుంచి 2023 వరకు రూ.8,21,651 కోట్ల అప్పు చేస్తే కేటీఆర్ మాత్రం రూ.2.78 లక్ష?ల కోట్ల అప్పు చేశామని చెప్పడం సరైంది కాదన్నారు. అబద్ధాలను ప్రచార అస్త్రాలుగా మార్చుకుని, 'గోబెల్స్' ప్రచారానికి పాల్పడు తున్నారని దుయ్య బట్టారు. అబద్ధాల పునా దుల మీద ఏ ఆర్థిక వ్యవస్థను నిర్మించలేమనీ, వాస్తవాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు.

**అప్పులు, వడ్డీలు కలిపి రూ.2.08 లక్షల కోట్లు చెల్లించాం**

ఈ రెండున్నరేండ్లలోనే ప్రజాప్రభుత్వం రూ.1.77 లక్ష?ల కోట్ల అప్పు చేసిందని భట్టి చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పుల కు రూ.2,08,681 కోట్లను అసలు, వడ్డీల రూపంలో బ్యాంకులకు చెల్లించిందని భట్టి వెల్లడించారు. కేవలం రూ.మూడు లక్షల కోట్లే అప్పు చేశామని కేటీఆర్, హరీశ్‌రావు అబద్ధా లు చెప్తే ఎలా? అని ప్రశ్నించారు. రిజర్వ్ బ్యాంక్ ద్వారా ప్రభుత్వ ఖాతాల నుంచి కట్టిన భారీ మొత్తం దేనికో వారే సమాధానం చెప్పా లని సవాల్ విసిరారు. భవిష్యత్ లోనూ కేసీఆరే మళ్లీ వస్తారని కేటీఆర్, హరీశ్‌రావు అంటు న్నారని, అలాంటప్పుడు మధ్యలో వారు చేసే ఈ హంగామా దేనికోసమని ప్రశ్నిం చారు. వారికి గతం లేదు, భవిష్యత్ లేదు, కనీసం నైతి కత అయినా ఉండాలి కదా? అని అన్నారు.

**అప్పు భారం తగ్గించాం**

బీఆర్ఎస్ ప్రభుత్వం కార్పొరేట్ బ్యాంకుల వద్ద 10 శాతం నుంచి 10.5 శాతం వరకు భారీ వడ్డీ రేట్లతో అప్పులు తెచ్చి రాష్ట్రంపై పెనుభారం వేసిందని భట్టి చెప్పారు. ప్రజా ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, ఆ అప్పులను డెబిట్ రీస్ట్రక్చరింగ్ ప్రక్రియలోకి తెచ్చిందన్నారు. దీనివల్ల 2025-26 నుంచి 2031-32 మధ్య కాలంలో చెల్లించాల్సిన రూ. 34,058 కోట్ల రుణ భారాన్ని, రూ.11,915 కోట్లకు తగ్గించామని వివరిం చారు. దీని ద్వారా రాష్ట్రానికి రూ.22,142 కోట్లు ఆదా అయ్యిందని చెప్పారు. అడ్డగోలుగా అప్పులు తెచ్చిన వారు, ఇలాంటి ఆర్థిక నిర్వహణపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

**సింగరేణిపై విషప్రచారం ఆపండి!**

సింగరేణి సంస్థపై ప్రతిపక్ష నేతలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని భట్టి తప్పుబట్టారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి ఆస్తులు, వనరులు రాష్ట్రానివని వివరించారు. "పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో సింగరేణికి కొత్తగా ఒక్క కోల్ బ్లాక్‌నైనా తెచ్చారా? కనీసం ఉత్పత్తి అయిపోయి మూతపడిన మైనింగ్ బ్లాకులకు బదులుగా కొత్తవి ప్రారంభించారా" అని సూటిగా ప్రశ్నించారు. భద్రాద్రి, యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టులను భారీగా విస్తరించిన కేసీఆర్ ప్రభుత్వం, వాటికి అవసరమైన బొగ్గు గనులను మాత్రం ఎందుకు సమకూర్చలేదని నిలదీశారు. కేంద్రం వేలం వేసిన కోల్ బ్లాకుల్లో పాల్గొని సింగరేణికి ఆ గనులను ఎందుకు దక్కించలేకపోయారని ప్రశ్నించారు. సింగరేణికి గనులు వస్తే రాయల్టీ రూపంలో వచ్చే ఆదాయం తెలంగాణకే చెందేదని అన్నారు. రాష్ట్రంలో బొగ్గు కొరత సృష్టించి, విద్యుత్ ప్రాజెక్టులను సంక్షోభంలోకి నెట్టడమే బీఆర్ఎస్ ఉద్దేశమా? అని ప్రశ్నించారు. సింగరేణి కాలరీస్‌లో 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైందని బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్త వమన్నారు. సింగరేణి అస్తిత్వం, కార్మికుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేందుకు చేస్తున్న దుష్ప్రచారమని చెప్పారు. సింగరేణి సంస్థలో ఎటువంటి అక్రమాలకు తావులేదనీ, సంస్థ భద్రత కోసం అత్యున్నత స్థాయి జియో-ఫెన్సింగ్ వ్యవస్థ ఉందని ఆయన స్పష్టం చేశారు. ఒక్క కిలో బొగ్గు కూడా మాయం కావడానికి అవకాశం లేన్నారు.సింగరేణి బొగ్గు మాయం వ్యవహారంపై సమగ్ర నివేదికను ఇవ్వాలని విజిలెన్స్ డైరెక్టర్‌ను భట్టి ఆదేశించారు. కోయగూడెం, సత్తుపల్లి-3 వంటి బొగ్గు బ్లాకులను సింగరేణికి దక్కకుండా చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని విమర్శిం చారు. వాటిని ప్రయివేటు వ్యక్తులకు కట్టబెట్ట డంలో కేసీఆర్ సర్కార్ పాత్ర ఉందన్నారు. దాదాపు 65 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలున్న సత్తుపల్లి-3 బ్లాకును ప్రయివేటు వారికి ఎందుకిచ్చారని ప్రశ్నిం చారు. సింగరేణిని ఆర్థికంగా దెబ్బతీసి, థర్మల్ పవర్ ప్రాజెక్టులకు బొగ్గు కొరత సృష్టించి, ప్రయివేటు వ్యక్తుల నుంచి బొగ్గు కొనుగోలు చేయాలన్నదే బీఆర్ఎస్ ప్రభుత్వ దుర్మార్గపు ఆలోచన అని ఆరోపించారు. గత పదేండ్లలో ఇరిగేషన్, రోడ్ల నిర్మాణాల పేరుతో ఎస్ఎస్ఆర్ రేట్లు పెంచిన బీఆర్ఎస్ ప్రభుత్వం గురుకుల పాఠశాలల్లో పిల్లలు తినే ఆహారానికి గానీ, వారి కాస్మోటిక్ ఛార్జీలకు గానీ రేట్లు ఎందుకు పెంచలేదని ప్రశ్నించారు. డైట్ ఛార్జీలను ఆరు నుంచి తొమ్మిది నెలల పాటు పెండింగ్‌లో పెట్టి విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసిన ఘనత గత ప్రభుత్వానిదేనన్నారు. పిల్లల డైట్, కాస్మోటిక్ ఛార్జీలను పెంచామన్నారు. నాణ్యత తో కూడిన దుస్తులు, షూస్, పుస్తకాలను ఓపెన్ టెండర్ల ద్వారా పారదర్శ కంగా అందిస్తు న్నామని వివరించారు. టెండర్ విలువ రూ. 1,142 కోట్లు ఉంటే, రూ.రెండు వేల కోట్ల దోపిడీ జరిగిందని ఆరోపించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

# మిస్టర్ జూపల్లి రాజీనామా చేయండి

మొదటి తరువాయి

అందుకే డ్యామేజ్ కంట్రోల్ మొదలు పెట్టారని, అందులో కూడా పప్పులో కాలే వేశారు. దాని సంగతి ఏంటో చూద్దామన్నారు. మొన్న సవాల్ విసిరి నిన్న తోక ముడిచి నాకు వాట్సాప్ లో ఒక ఉత్తరం పెట్టారు. పూటకో సవాలు.. రోజుకో అడ్రస్ లెక్క ఉంది జూపల్లి సంగతి అని విమర్శించారు. మొదలేమో తెలంగాణ భవన్ అన్నాడు.. తర్వాత అమరవీరుల స్థూపం అన్నాడు.. ఇప్పుడేమో సోమాజిగూడ ప్రెస్ క్లబ్ అంటుండు. ముందు నన్ను కేటీఆర్ ను చర్చకు రమ్మన్నాడు.. ఇప్పుడు కేసీఆర్ ను రావాలంటున్నారు. 2023 డిసెంబర్ నుంచి 2026 జూన్ వరకు రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్ఆర్బీఎం కింద తెచ్చిన అప్పు రూ.1,86,087 కోట్లు అయితే.. ఆయన నాకు రాసిన ఉత్తరంలో రూ.1,77,058 కోట్లు అని చెప్తుండు. మరి ఆ రూ.10 వేల కోట్లు ఎక్కడికి పోయినయ..? అని హరీశ్ రావు ప్రశ్నించారు. కాగ్ రిపోర్టు కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పు రూ. 4.15 లక్షల కోట్లు అని అసెంబ్లీలో చెప్పింది. నేను చెప్పింది, కాగ్ చెప్పింది ఒక్కటే. అబద్ధాలు చెబుతూ గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు. జూపల్లి గారు నేను అసెంబ్లీలో మాట్లాడిన వీడియో, రేవంత్ రెడ్డి మాట్లాడిన వీడియో, ఆర్బీఐ లెక్కలు మీకు వాట్సాప్ లో పంపుతున్నా చదువుకో.. చీము నెత్తురు ఉంటే రాజీనామా చేయాలని సవాల్ విసురుతున్నా అన్నారు. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ ఆశీర్వాదంతో సంగారెడ్డి జిల్లా, సదాశివపేట నియోజకవర్గానికి ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా నిధులు తీసుకొచ్చాం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ హయాంలో మంజూరైన ఎస్డీఎఫ్ నిధులను కూడా వెనక్కి తీసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. అదే విధంగా సంగమేశ్వర--బసవేశ్వర ప్రాజెక్టు ద్వారా నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉండగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టును అటకెక్కించి సంగారెడ్డి జిల్లాకు తీవ్ర అన్యాయం చేస్తోంది. రేపు ఏడు మండలాల ప్రజలు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఉంది. సంగమేశ్వర ప్రాజెక్టు గురించి, బసవేశ్వర ప్రాజెక్టు గురించి జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఒక్కరోజైనా మాట్లాడారా..? అని హరీశ్ రావు ప్రశ్నించారు. జిల్లాకు చెందిన మంత్రి ఈ అంశంపై ఎందుకు మాట్లాడటం లేదు..? మీ నియోజకవర్గాల్లో ఉన్న ప్రాజెక్టులకు నిధులు ఇస్తే, మా సంగారెడ్డి జిల్లాకు, మా రైతులకు ఉపయోగపడే సంగమేశ్వర బసవేశ్వర ప్రాజెక్టులకు ఎందుకు నిధులు ఇవ్వడం లేదు.


# మళ్లీ డీలిమిటేషన్ బిల్లు..

మొదటి తరువాయి

మంది తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) ఎంపీల విలీనానికి సంబంధించిన అంశంపై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.
అలాగే, లోక్‌సభలో ఈ తిరుగుబాటు ఎంపీల సీట్ల కేటాయింపుపై కూడా నిర్ణయం వెలువడవచ్చు. మూడింట రెండు వంతుల మెజారిటీని సాధించే దిశగా అడుగులు వేస్తున్న ఎన్‌డీఏ ప్రభుత్వం ఈ సమావేశాల సందర్భంగా రెండు రాజ్యాంగ సవరణ బిల్లులతోసహా పలు కీలక బిల్లులను ఆమోదింపచేయడానికి సన్నద్ధమవుతున్నది. మహిళల రిజర్వేషన్‌పై 131వ రాజ్యాంగ సవరణ బిల్లు, ప్రతిపాదిత సవరణలతో నియోజకవర్గాల పునర్విభజన(డీలిమిటేషన్) బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టే అవకాశం ఉంది. సవరించిన బిల్లులో లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల సంఖ్యా బలాన్ని 50% పెంచే నిబంధన ఉండవచ్చని తెలుస్తున్నది. 30 రోజులకు పైగా నిర్బంధంలో ఉన్న పక్షంలో ప్రధాని, ముఖ్యమంత్రులు, మంత్రులు తమ పదవులకు రాజీనామా చేయాలన్న నిబంధనను కూడా 130వ రాజ్యాంగ సవరణ బిల్లులో ప్రతిపాదించే అవకాశం ఉంది. ఈ నిబంధన దుర్వినియోగం కాకుండా కొన్ని రక్షణ, ముందు జాగ్రత్త చర్యలను సంయుక్త పార్లమెంటరీ కమిటీ(జేపీసీ) సిఫార్సు చేసే అవకాశం ఉంది. ఒక దేశం, ఒక ఎన్నికల బిల్లుపై ఏర్పాటు చేసిన కమిటీ కాలపరిమితిని పొడిగించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవచ్చునని తెలుస్తున్నది. ఈసీఆర్ఏకు సంబంధించిన వివాదాస్పద చట్టానికి చెందిన అంశం కూడా ఈ సమావేశాల్లో చర్చకు రానున్నది. వికసిత్ భారత్ శిక్షా అధిష్టాన్, డోపింగ్ వ్యతిరేక సంస్కరణలు, సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య పెంపు, కార్పొరేట్ చట్టాల సంస్కరణలు, సెక్యూరిటీల మార్కెట్ కోడ్ వంటి అంశాలను కూడా ఆమోదం కోసం ప్రవేశపెట్టే అవకాశం ఉంది.

## సంపాదకీయం

# కొమ్ముకాస్తారా?




వామపక్షల పోరాటంతో నాడు యూపీఎ ప్రభుత్వం తెచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీఎన్ఆర్ఈజీఏ) గ్రామీణ భారతావని ఉపాధికి ఎంతగానో భరోసానిచ్చింది. అయితే, దీన్ని నిర్వీర్యం చేయాలన్న కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రయత్నాలు కొత్తవి కావు. నిధుల కోతలు, వేతనాల చెల్లింపుల్లో జాప్యం, పనిదినాల తగ్గింపు, రాష్ట్రాలపై ఆర్థిక భారం మోపడం వంటి చర్యలతో పదేళ్లుగా ఈ చట్టాన్ని బలహీన పరుస్తూనే వస్తున్నది. ఇప్పుడు 'వీబీజీ-రామ్‌జీ' పేరుతో కొత్త వ్యవస్థను తెచ్చి పాత చట్టం స్వరూపాన్నే మార్చింది. హక్కు స్థానంలో దయగా నిలిచే ఈ పథకాన్ని దేశవ్యాప్తంగా రైతు, కార్మిక, వామపక్ష, ప్రజా సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి. కానీ, ఆశ్చర్యకరంగా మన రాష్ట్ర ప్రభుత్వం 'వీబీజీ-రామ్‌జీని అమలు చేస్తూ సుప్రీంకోర్టుకు వెళ్తాం' అని చెప్పడం సర్వత్రా విమర్శలకు తావిచ్చింది. ఎందుకంటే కేంద్రంపై పోరు సలపకుండా కోర్టు ద్వారా ఒనగూరే ప్రయోజనం శూన్యం. పని అడిగిన ప్రతి గ్రామీణ కుటుంబానికి ఉపాధి కల్పించడం ప్రభుత్వ బాధ్యత. దానికి 'ఉపాధి హామీ' హక్కు ఆధారిత చట్టం. అలాంటి చట్టాన్ని కేంద్రం పరిపాలనా ఉత్తర్వులతో మార్చే హక్కు లేదు. కొత్త పథకం అమలు వల్ల బయోమెట్రిక్ హాజరు, యాప్ ఆధారిత నమోదు, కేంద్రీకృత డేటా నియంత్రణ వంటి నిబం ధనలతో కార్మికులకు కొత్త అవరోధాలు ఏర్పడుతున్నాయి. నెట్‌వర్క్ సమస్యలు, సాంకేతిక లోపాలు, వేలి ముద్రల వైఫల్యం వంటి వాటివల్ల అనేక కుటుంబాలు పని కోల్పోతున్నాయి. పైగా పథకంలోని నిబంధనలు చాలా అస్పష్టంగా ఉన్నాయి. దీని అమలుపై పంజాబ్, కర్నాటక రాష్ట్రాలు బహిరంగంగానే వ్యతిరేకించాయి. జార్ఖండ్ అధికారిక తీర్మానం చేసి వ్యతిరేకించింది. కేరళలోని గత ఎల్‌డీఎఫ్ ప్రభుత్వం అసెంబ్లీలోనే చర్చకు పెట్టి అమలు చేయబోమని ప్రకటించింది. దీన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసింది. అలాంటప్పుడు తెలంగాణ ప్రభుత్వం ఎందుకు తొందరపడుతోంది? నిజంగా ఈ విధానం రాజ్యాంగ విరుద్ధమని నమ్మితే, దాన్ని అమలు చేయకుండా ఇతర రాష్ట్రాలతో కలిసి కేంద్రంపై రాజకీయ, న్యాయపరమైన పోరాటం చేయాలి. కానీ, అమలు చేస్తూ కోర్టుకు వెళ్తామనడం ప్రజలపక్ష?న పోరాడే వైఖరి కాదు, అవకాశవాదమే అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న వాదన ఏమిటంటే, అమలు చేయకపోతే కేంద్రం నిధులు నిలిపివేస్తుందని. కానీ, ఇదే ప్రశ్న గతంలో అనేక కేంద్ర పథకాల విషయంలో వచ్చింది. సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్రం వ్యవహరిస్తే రాష్ట్రాలు సమిష్టిగా ఎదిరించాయి. అవసరమైతే సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. కానీ ముందుగా కేంద్రం ఆదేశాలను అమలు చేసి, తరువాత వ్యతిరేకిస్తామని చెప్పిన ఉదాహరణలు చాలా అరుదు. ఈ పథకంలోని కుట్ర నలభై శాతం వాటా రాష్ట్రమే భరించాలనేది. ఇప్పటికే అప్పుల కుప్పతో తిప్పలు పడుతున్న సర్కారు ఎక్కడినుంచి తెచ్చి ఈ భారాన్ని మోస్తుంది? కర్నాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకం వ్యతి రేకించాలని ప్రజలకు బహిరంగంగా పిలుపునిచ్చింది. ఇక్కడేమో ఈ విధానాన్ని అనుసరిస్తోంది. ఇదే కాదు, జాతీయ స్థాయిలో బీజేపీని విమర్శిస్తూ, రాష్ట్రంలో మాత్రం కేంద్రం నిర్ణయాన్ని అమలు చేయడాన్ని ఎలా చూడాలి. ఒకవైపు కేంద్రం సమాఖ్య వ్యవస్థను దెబ్బతీస్తోందని ఆరోపించడం, మరోవైపు అదే నిర్ణయానికి తలవంచడం ప్రజలకు ఎలాంటి సందేశం ఇస్తుంది? ఇవి పోరాట రాజకీయాలా? లేక రాజీ రాజకీయాలా? అనే ప్రశ్న ఎదురవుతోంది.ఎంజీఎన్ఆర్ఈజీఏను బలహీనపరచడం వెనుక కేంద్ర ప్రభుత్వ ఉద్దేశం స్పష్టంగా కనిపిస్తోంది. గ్రామీణ ఉపాధిపై ప్రభుత్వ బాధ్యతను తగ్గించడం, సంక్షేమ వ్యయాన్ని కుదించడం, కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధా నాలకు మరింత స్థలం కల్పించడం దాని లక్ష్యం. గత పదేండ్లుగా బడ్జెట్ కోతలు, పెండింగ్ బిల్లులు, వేతనాల ఆలస్యం ద్వారా ఇదే వ్యూహాన్ని అమలు చేస్తూ వచ్చింది. ఇప్పుడు వీబీజీ రామ్‌జీ ద్వారా సాంకేతికత పేరుతో మరింత కట్టుదిట్టమైన నియంత్రణ తీసుకురావాలని చూస్తోంది. ఇంతటి సంక్ష?ోభం గ్రామీణ వాతావరణాన్ని అలుముకోబోతుంటే 'మేం కోర్టుకు వెళ్తాం'అని ప్రభుత్వం వాదిస్తే సమస్య తీవ్రతను అర్థం చేసుకోనట్టే. కేంద్రం కుట్రను అడ్డుకోవాలంటే కేవలం కోర్టు కేసులు సరిపోవు. రాజకీయ సంకల్పం, ప్రజా ఉద్యమాలు కావాలి. ఇతర రాష్ట్రాలను కలుపుకుని కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలి. గ్రామీణ పేదల జీవనాధారమైన ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే ఏ చర్యనైనా బహిరంగంగా తిరస్కరించాలి. అమలును నిలిపివేసి రాజ్యాంగ బద్ధమైన పోరాటానికి సిద్ధమవ్వాలి. కానీ, అమలు చేస్తూ కేంద్రంపై పోరాడుతామంటే బలహీనపడతాము. కేంద్రం ఒత్తిడికి లొంగకుండా ప్రజల పక్షాన నిలబడటమే నిజమైన రాజకీయ ధైర్యం. ఎంజీఎన్ ఆర్‌ఈజీఏ హక్కులను కాపాడే పోరాటంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుండాలి కానీ, బీజేపీ కుట్రకు అమలు యంత్రాంగంగా మారకూడదు. ఇదే ప్రజాస్వామ్యానికి, సమాఖ్య స్ఫూర్తికి, గ్రామీణ భారత భవిష్యత్తుకు అవసరం.

# రాష్ట్రస్థాయి 'ఆదర్శ ఐక్యరాజ్యసమితి'లో మెదక్ విద్యార్థుల సత్తా

## 9 మందికి అవార్డులు

**మెదక్ జిల్లా -03 జూలై, (మహాప్రభ ).**
రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలకు మొదటి సారిగా నిర్వహించిన ఆదర్శ ఐక్యరాజ్యసమితి కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన తొమ్మిది మంది విద్యార్థులను జిల్లా అదనపు కలెక్టర్ మెంచు నగేష్ విద్యార్థులను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాల వలన విద్యార్థులలో నాయకత్వ పటిమను వెలికి తీసేందుకు , అంతర్జాతీయ పరిజ్ఞానాన్ని కలిగించేందుకు ఇవి ఎంతగానో ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు. విద్యార్థులలో భావవ్యక్తీకరణ నైపుణ్యం వెల్లి విరవాలంటే ఇలాంటి కార్యక్రమాలతో పాటు మాదిరి పార్లమెంట్ వంటి కార్యక్రమాలను మండల, జిల్లా స్థాయిలో కూడా నిర్వహించాలని జిల్లా విద్యాధికారి రాజుగారు సోషల్ ఫోరం సభ్యులకు సూచించారు. అదేవిధంగా రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలిచిన తొమ్మిది మంది విద్యార్థులను అభినందించారు. అదేవిధంగా వారు రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలిచేందుకు వారిని ప్రోత్సహిస్తూ ముందుండి నడిపించినటువంటి గైడ్ టీచర్లను శాలువాలతో సన్మానించడం జరిగింది. రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఆదర్శ ఐక్యరాజ్యసమితి కార్యక్రమాన్ని రాష్ట్రస్థాయిలో పాఠశాల విద్యాశాఖ మరియు తెలంగాణ సాంఘిక శాస్త్ర ఫోరం సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాదులోని రాజేంద్రనగర్ టి జి ఐ ఆర్ డి లో మే నెలలో నిర్వహించారు. ఈ రాష్ట్రస్థాయి సమావేశానికి మొత్తం తెలంగాణ రాష్ట్రంలోని 23 జిల్లాల నుండి ప్రతి జిల్లాకు



పది మంది వివిధ దేశాల ప్రతినిధులుగా ఒకరు అంతర్జాతీయ ప్రెస్ మండలి సభ్యులుగా విద్యార్థులు హాజరయ్యారు. ఈ మొత్తం మంది విద్యార్థులను ఐదు కమిటీలుగా ఏర్పాటు చేయడం జరిగింది. మెదక్ జిల్లాకు ఐక్యరాజ్యసమితి బాలల నిధి అనే కమిటీలో దోపిడీ, అక్రమ రవాణా, కార్మిక దోపిడీలను నివారించడానికి మరియు ప్రతిస్పందించడానికి బాలల రక్షణ చట్రాన్ని మెరుగుపరచడం అనే అంశాన్ని కేటాయించడం జరిగింది. ఈ అంశంలో నాలుగు విభాగాలలో 10 ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు కేటాయించడం జరిగింది. అందులో 8 మంది విద్యార్థులు మెదక్ జిల్లాకు చెందిన వారే విశేషం.ఈ అంశంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముస్లాపూర్ అల్లాదుర్గకు చెందిన పల్లె పూజ శ్రీ టర్కీ దేశ ప్రతినిధిగా వ్యవహరించి ఉత్తమ డెలికేట్ అవార్డును పొందడం జరిగింది. అదేవిధంగా రెండు హై కమండెషన్ అవార్డులలో రెండూ మెదక్ జిల్లా విద్యార్థులకే దక్కటం అభినందనీయం అందులో శంకరంపేట ఆర్ మోడల్ స్కూల్ కు చెందిన బి అభిజ్ఞ ఎమన్ దేశానికి ప్రతినిధిగా, నర్సాపూర్ జక్కపల్లి మోడల్ స్కూల్ విద్యార్థి ఎల్ వనిశిక థాయిలాండ్ దేశానికి ప్రతినిధిగా వ్యవహరించి ఈ అవార్డులను పొందారు. స్పెషల్ మెన్షన్ అవార్డుల్లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూచన్ పల్లి హవేలీ ఘన్పూర్ మండలానికి చెందిన కే అభినయ వియత్నాం ప్రతినిధిగా వ్యవహరించి ఈ అవార్డును గెలుచుకున్నారు. అదేవిధంగా హానరబుల్ మెన్షన్ లో భాగంగా ఐదు అవార్డులలో నాలుగు మెదక్ జిల్లాకే దక్కాయి నర్సాపూర్ జక్కపల్లి మోడల్ స్కూల్ కు చెందిన ఆర్సియా ఫాతిమా ఉగాండాకు ప్రతినిధిగా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాళ్ళకల్ మనోహరాబాద్ మండలానికి చెందిన పావులే ఐశ్వర్య యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా కు ప్రతినిధిగా , యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ కు ప్రతినిధిగా ఎ సమీక్ష , టి జి ఆర్ ఎస్ గర్ల్స్ మెదక్, వార్డు నెంబర్ వన్ గాంధీనగర్ కు చెందిన తోవల్లి జయశ్రీ యునైటెడ్ కింగ్డమ్ ప్రతినిధిగా వ్యవహరించి ఈ అవార్డులను పొందారు. అదేవిధంగా అంతర్జాతీయ ప్రెస్ లో స్పెషల్ మెన్షన్ అవార్డులో భాగంగా శంకరంపేట ఆర్ మాడల్ స్కూలుకు చెందిన చైతన్య తేజ కు ఈ అవార్డు దక్కింది.ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శనం మూర్తి, సాంఘిక శాస్త్ర జిల్లా ఫోరం అధ్యక్షులు తిరునగరి నర్సింలు, సోషల్ ఫోరం రాష్ట్ర బాధ్యులు ఉన్నం రవిబాబు, సోషల్ ఫోరం జిల్లా కోశాధికారి సత్యనారాయణ, గైడ్ టీచర్లు పాల్గొన్నారు.

# సార్ వస్తే సూపర్ ఫుడ్ -- లేకుంటే నీళ్లచారు..

**-విద్యార్థి సంఘాల సంచలన ఆరోపణ**
**-ఫుడ్ కమిషనర్ వచ్చారని ఒకరోజే పండగ భోజనం..**
**-మిగతా రోజులు కుళ్లిన కూరలేనా? విద్యార్థి నేతల ఫైర్**
**-ముందస్తు సమాచారంతో అప్రమత్తమైన అధికారులు..**
**-ఈరోజే కడుపునిండా తిన్నాం: విద్యార్థులు**

**నందికొట్కూరు, జూలై 3 ( మహాప్రభ )**
నందికొట్కూరు నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, కస్తూర్బా, మోడల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో అధికారులు తనిఖీలకు వచ్చిన రోజే నాణ్యమైన భోజనం అందిస్తున్నారని విద్యార్థి సంఘాల నాయకులు రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్త విజయ్ ప్రతాప్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. శుక్రవారం నందికొట్కూరులో తనిఖీలు నిర్వహించిన ఫుడ్ కమిషన్ చైర్మన్‌కు అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య కార్యదర్శి డక్కా కుమార్, రాయలసీమ పరిరక్షణ స్టూడెంట్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు బి. శేఖర్ నాయుడు, ఆంధ్ర విద్యార్థి సంఘం కార్యదర్శి కే. నాగరాజు వినతిపత్రం



సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఫుడ్ కమిషన్ చైర్మన్ తనిఖీలకు వస్తున్నారనే సమాచారం ముందుగానే అందడంతో విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, వార్డెన్లు, వంట ఏజెన్సీలు ప్రత్యేక ఏర్పాట్లు చేశారని ఆరోపించారు. సాధారణ రోజుల్లో అందించని నాణ్యమైన భోజనాన్ని తనిఖీ రోజున మాత్రమే అందించారని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని పలు పాఠశాలలు, హాస్టళ్లలో మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని, నాణ్యత లేని పప్పు, సాంబారు, కూరగాయలు వడ్డిస్తున్నారని ఆరోపించారు. సాధారణంగా ఉపయోగించని ఆహార పదార్థాలను తనిఖీ రోజున మాత్రమే వినియోగించడం ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు.తనిఖీ రోజున విద్యార్థులు కడుపునిండా నాణ్యమైన భోజనం చేశారని, అయితే ఇదే పరిస్థితి ప్రతిరోజూ ఉండేలా చర్యలు తీసుకోవాలని ఫుడ్ కమిషన్ చైర్మన్‌ను కోరారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ, ఎయిడెడ్, గురుకుల, కస్తూర్బా, మోడల్ పాఠశాలలు, ఎస్సీ, బీసీ సంక్షేమ వసతి గృహాల్లో నాణ్యత లేని భోజనం అందిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. అలాగే అధికారులు తనిఖీల కోసం వచ్చినప్పుడే కాకుండా, ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా తరచూ ఆకస్మిక తనిఖీలు నిర్వహించి విద్యార్థులకు ప్రతిరోజూ నాణ్యమైన భోజనం అందేలా చూడాలని ఫుడ్ కమిషన్‌ను కోరారు.

# పేద పిల్లల భోజనంలో అక్రమాలు చేస్తే కఠిన చర్యలు..

**-ఫుడ్ కమిషన్ చైర్మన్ హెచ్చరిక**
**-లంచాలకు పాల్పడితే సస్పెన్షన్, ఫైన్లు తప్పవని స్పష్టం..**
**నందికొట్కూరులో ఆకస్మిక తనిఖీలు**

**నందికొట్కూరు, జూలై 3 ( మహాప్రభ )**
పేద పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న భోజనం, పోషకాహారంలో ఎలాంటి అవకతవకలు జరిగినా కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్త విజయ్ ప్రతాప్‌రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన ఆయన, అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.పగిడ్యాల మండలం లక్ష్మాపురం అంబేద్కర్ గురుకులంతో పాటు నందికొట్కూరులోని వివిధ హాస్టళ్లు, కోట హైస్కూల్, సీఎస్ఐ ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, ఆహార నిల్వలు, వసతులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద పిల్లల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పౌష్టికాహారం అందిస్తున్నాయని, అందులోనూ



అక్రమాలకు పాల్పడే అధికారులను ఉపేక్షించే ప్రసక్తే లేదన్నారు. నాసిరకం ఆహారం అందించడం, ఆహార పదార్థాలను దుర్వినియోగం చేయడం, లంచాలకు పాల్పడడం వంటి ఘటనలు వెలుగుచూస్తే శాఖాపరమైన చర్యలతో పాటు సస్పెన్షన్, జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. హాస్టళ్లలో అందిస్తున్న భోజనం నాణ్యతపై విద్యార్థుల నుంచే ఫిర్యాదులు వచ్చాయని, ముఖ్యంగా ఉప్మా నాణ్యతపై అసంతృప్తి వ్యక్తమైందన్నారు. వెంటనే మెనూను మెరుగుపర్చాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అవసరానికి మించి బియ్యం నిల్వ చేయడం వల్ల పురుగు పట్టిన ఘటనలను ప్రస్తావిస్తూ, అవసరానికి అనుగుణంగానే నిల్వ ఉంచాలని సూచించారు. గురుకులాల్లో వంట సిబ్బంది వేతనాల కోత, ఫేస్ యాప్ సెలవుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.రేషన్ దుకాణాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, మధ్యాహ్న భోజన పథకం, పీఎం మాతృ వందన యోజన తదితర కార్యక్రమాలు ఫుడ్ కమిషన్ పరిధిలోనే ఉంటాయని పేర్కొన్నారు. ఆహార సరఫరాలో లోపాలు, అక్రమాలు జరిగినట్లు తేలితే సుమోటోగా కేసులు నమోదు చేయడం, భారీ జరిమానాలు విధించడం, సస్పెన్షన్‌కు సిఫారసు చేసే అధికారాలు కమిషన్‌కు ఉన్నాయని స్పష్టం చేశారు. ప్రతి మండల స్థాయి అధికారి వారానికి కనీసం రెండుసార్లు తన పరిధిలోని పాఠశాలలు, హాస్టళ్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, రేషన్ దుకాణాలను తనిఖీ చేసి లోపాలను సరిదిద్దాలని ఆదేశించారు. అలాగే నందికొట్కూరు పరిధిలోని ఇద్దరు ఎంఈఓలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం

**రామన్నపేట, జూలై 3 ( మహాప్రభ )**
కామినేని దంత వైద్యశాల, నార్కట్పల్లి వారి సహకారంతో మునిపంపుల భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని దంత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆరోగ్య పరిరక్షణ కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించిన కామినేని




దంత వైద్యశాల వైద్యులు, సిబ్బందికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ శిబిరంలో దంత వైద్యులు రోగులను పరీక్షించి అవసరమైన వైద్య సలహాలు, చికిత్సలు అందించారు. పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు శిబిరానికి హాజరై దంత పరీక్షలు చేయించుకుని వైద్య సేవలను పొందారు.ఈ కార్యక్రమంలో కామినేని దంత వైద్యశాల పిఆర్ఓ చంద్రశేఖర్,డా.శృతి,డా. రామాసాయి చరణ్,డా. మణికంఠ,డా. హసీత రాజ్,డా.దూబే దీప్తి, డా. అమూల్య రెడ్డి,భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు తాళ్లపల్లి జితేందర్,గంటెపాక శివ కుమార్, బూడిద బిక్షం, ఉంద్రాతి నర్సింహా,జంపాల ఉమాపతి, హేమలత,సంధ్య,ఉమ,గ్రామ ప్రముఖులు, వైద్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బాలునాయక్ జన్మదిన సందర్భంగా
# తీదేడు మంచినీటి బోరు ఏర్పాటు

**దేవరకొండ జూలై 3 ( మహాప్రభ )**
దేవరకొండ నియోజకవర్గం లోని చింతపల్లి మండలంలో తీదేడు గ్రామంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనవత్ బాలు నాయక్ పుట్టినరోజు సందర్భంగా తీదేడు గ్రామంలో కలగొని రాజశేఖర్ గౌడ్ ఇంటి దగ్గర సొంత నిధులలతో గ్రామ ప్రజలకు బోరును వేయించిన తీదేడు మాజీ సర్పంచ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కాయితి జితేందర్ రెడ్డి చింతపల్లి మండలం,తీదేడు(వెంకటంపేట) గ్రామంలో కలగొని రాజశేఖర్ గౌడ్ ఇంటి కాలనిలో కాలనీ వాసులకు తీవ్ర నీటి ఎద్దడి ఉన్నందున అక్కడి ప్రజలు తీదేడు గ్రామ సర్పంచ్ కు పలు మార్లు చెప్పడం జరిగింది. సర్పంచ్ నేను మీకు బోర్ వేయించలేను అని చెప్పడం జరిగింది. పలు మార్లు కాలనీ ప్రజలు సర్పంచ్ కు చెప్పిన కూడా నీటి సమస్య ను తీర్చలేను అని అన్నారు. బోరు వేయించలేను అని చెప్పడం జరిగింది. మాకు నీటి సమస్య ఉన్నది మాకు నీళ్లు రావడం లేదు అని తీదేడు మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి దగ్గరికి కాలనీ వాసులు, ప్రజలు పోయి వారిని



అడుగగా వెంటనే మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి స్పందించి మీకు నీటి సమస్య తీర్చడానికి నాయొక్క సొంత నిధులతో మీ కాలానికి బోరు వేయిస్తానని చెప్పి ఈరోజు దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనవత్ బాలు నాయక్ పుట్టిన రోజు సందర్భంగా తీదేడు గ్రామంలో కలగొని రాజశేఖర్ గౌడ్ ఇంటి దగ్గర బోరు వేయించి,మోటార్ ను బిగించి ప్రారంభించిన తీదేడు మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి .బోరు వేయించినదుకు కాలనీ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.కాయితి జితేందర్ రెడ్డి నిశాలవతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో తీదేడు మాజీ సర్పంచ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ యాదవ్, కలగొని రాజశేఖర్ గౌడ్ మాజీ వార్డు సభ్యులు,మార్కెట్ డైరెక్టర్ రామవత్ హనుమ నాయక్, దాసరి మారయ్య,సందే లక్ష్మయ్య,పల్లెటి నర్సింహ,సందే బిక్షం,నెలపట్ల మురళి,గంటేల నరేష్,ఉడుత లింగయ్య,రామవత్ శ్రీను నాయక్,రామవత్ భగ్గు నాయక్,కలగొని మల్లయ్య,తిరుమని విష్ణు,పూల వెంకటయ్య,సందే వెంకటయ్య,నర్సింహ,రామలింగం,శ్రీను,రాములు,రాశి క శంకర్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నా

## ప్రభుత్వ కాలేజీలకు చాక్ పీసులు కూడా
# సప్లయ్ చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం

**- బొడ్డుపల్లి కృష్ణ**

**దేవరకొండ జూలై 3( మహాప్రభ )**
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యావ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని, ప్రభుత్వ కాలేజీలకు కనీస అవసరమైన చాక్ పీసులు కూడా సరఫరా చేయలేని దుస్థితికి తీసుకువచ్చిందని బీఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ తీవ్రంగా విమర్శించారు. విద్యాశాఖను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వద్దే ఉంచుకున్నప్పటికీ, ప్రభుత్వ కాలేజీలకు అవసరమైన కనీస నిధులు కూడా విడుదల చేయకుండా విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఒకవైపు మంత్రుల విలాసవంతమైన ఖర్చులకు వేల కోట్ల



రూపాయలు వెచ్చిస్తూనే, మరోవైపు పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ విద్యాసంస్థలకు అవసరమైన మౌలిక వసతులు, బోధన సామగ్రి కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ప్రభుత్వ కాలేజీల్లో చాక్ పీసులు, ఫర్నిచర్, ల్యాబ్ పరికరాలు వంటి కనీస అవసరాలు కూడా లేకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. విద్యారంగాన్ని బలోపేతం చేయకుండా నిర్లక్ష్యం చేయడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కాలేజీలకు వెంటనే తగిన నిధులు విడుదల చేసి, అవసరమైన మౌలిక సదుపాయాలు, బోధన సామగ్రిని అందించాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులతో కలిసి ఆందోళనలు చేపడతామని బొడ్డుపల్లి కృష్ణ హెచ్చరించారు

## కొండమల్లేపల్లిలో ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్
## జన్మదినోత్సవం సందర్భంగా ఘనంగా రక్తదాన శిబిరం

**దేవరకొండ డివిజన్ జులై 3 ( మహాప్రభ )**
కొండమల్లేపల్లి మండలంలో అభివృద్ధి ప్రధాత, ప్రజల అభిమాన నాయకులు, గౌరవ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా ( ఎన్ ఎస్ యు ఐ ) ఆధ్వర్యంలో ఘనంగా స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే సతీమణి శ్రీమతి నేనావత్ జ్యోతి ప్రసన్న బాలు నాయక్ యువజన నాయకులు నేనావత్ దేవరన్ నాయక్ గా హాజరై రక్తదాతలను అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ, రక్తదానం మహాదానమని, ఒక వ్యక్తి చేసిన రక్తదానం అనేకమంది ప్రాణాలను కాపాడే



గొప్ప మానవతా సేవ అని పేర్కొన్నారు. యువత సేవా భావంతో ఇలాంటి సామాజిక కార్యక్రమాల్లో పెద్దఎత్తున పాల్గొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ జన్మదినాన్ని కేవలం వేడుకగా కాకుండా, సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాల ద్వారా నిర్వహించడం అభినందనీయమని వారు తెలిపారు. ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే బాలు నాయక్ ఆశయాలకు అనుగుణంగా యువత సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం సంతోషకరమని అన్నారు. ఈ రక్తదాన శిబిరంలో పెద్ద సంఖ్యలో యువకులు, విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన (ఎన్ ఎస్ యు ఐ) నాయకులు, వైద్య సిబ్బంది, రక్తదాతలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, (ఎన్ఎస్ యుఐ )నాయకులు, యువజన ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, వైద్యులు, వైద్య సిబ్బంది, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవరకొండ ఎమ్మెల్యే
# నేనావత్ బాలు నాయక్ జన్మదిన వేడుకలు

**దేవరకొండ జూలై 3 ( మహాప్రభ )**
దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే బాలు నాయక్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో దేవరకొండ నియోజకవర్గంలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తో పాటు వారి సతీమణి జ్యోతి ప్రసన్న కి, కుమారుడు దేవరన్ నాయక్‌ను పుష్పగుచ్ఛాలతో, శాలువాలతో ఘనంగా సత్కరించి, గజమాలలు వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ, తన జన్మదినాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపేందుకు విచ్చేసిన "నల్లగొండ జిల్లా కాంగ్రెస్










పార్టీ అధ్యక్షులు శ్రీ పున్న కైలాష్ నేత కి, నియోజకవర్గ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు." "ప్రజల ఆశీర్వాదం, కాంగ్రెస్ పార్టీ నాయకత్వం సహకారంతో దేవరకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ప్రతి గ్రామ అభివృద్ధి, ప్రతి కుటుంబ సంక్షేమమే తన లక్ష్యమని పేర్కొన్నారు." ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉన్న కైలాష్ నేత , దేవరకొండ నియోజకవర్గం అన్ని మండలాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు జన్మదిన వేడుకలు ఆత్మీయ వాతావరణంలో, హర్షాతిరేకాల మధ్య అత్యంత ఘనంగా జరిగాయి

## యాసంగి వరి బోనస్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసింది

**దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

**దేవరకొండ జూలై 3 ( మహాప్రభ )**
యాసంగి సీజన్ ముగిసినా రైతులకు ఇస్తామని ప్రకటించిన వరి బోనస్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ చెల్లించకపోవడం దురదృష్టకరమని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ విమర్శించారు. గత యాసంగి వరి బోనస్ కింద రైతులకు ఇవ్వాల్సిన రూ.1,159 కోట్లను ప్రభుత్వం చెల్లించకుండా ఎగ్గొట్టిందని, ఈ యాసంగిలో కూడా సుమారు రూ.700 కోట్ల వరి బోనస్‌ను ఇవ్వకుండా



రైతులను తీవ్ర నిరాశకు గురి చేసిందని ఆయన అన్నారు.అన్నం పెట్టే అన్నదాతల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి రైతులకు రావాల్సిన బోనస్ మొత్తాన్ని ఆలస్యం చేయకుండా విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే బాలు నాయక్ జన్మదిన సందర్భంగా వృద్ధాశ్రమములో బ్రెడ్లు, పండ్లు పంపిణీ

**దేవరకొండ జూలై 3 ( మహా ప్రభ )**
దేవరకొండ కాంగ్రెస్ పార్టీ మరియు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యములో దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక జన్మదిన వేడుకలు సందర్బంగా వృధాశ్రమములో బ్రేడ్, పండ్లు పంపిణి చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో దేవరకొండ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మారుపాకుల సురేష్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు,కాంగ్రేస్ పార్టీ జిల్లా కోఆర్డినేటర్, సిరాజ్ ఖాన్, దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్



అల్లంపల్లి నర్సింహా,దేవరకొండ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు శ్రీ లోకసాని శ్రీధర్ రెడ్డి,, కాంగ్రెస్ పార్టీ నాయకులు హనుమంతు వెంకటేష్ గౌడ్,పొన్నబోయిన సైదులు, కౌన్సిలర్లు రాయిస్, సాయి చంద్ర, గాజుల మురళి,నజీర్, సామలయ్య, ఆంకూరి ప్రసాద్, బచ్చనమోని కోటి,కడారి అంజి,గోవిందు,యువజన కాంగ్రేస్ దేవరకొండ మండల అధ్యక్షులు ముకురోజు రాజు,యువజన కాంగ్రెస్ నాయకులు ఉమర్, మూడవత్ సాగర్, నేనావత్ పాండు, దుబ్బ చరణ్,పోతురాజు ధనరాజ్,కొర్ర మహేందేర్,సాయినాథ్ రెడ్డి, రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రస్తుత కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## నాణ్యమైన వైద్యం అందించాలి


**-దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**



**దేవరకొండ జూలై 3 ( మహాప్రభ )**
పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం కొండమల్లెపల్లి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీరక్ష తల్లి--పిల్లల ఆసుపత్రిని మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటు ధరల్లో మెరుగైన వైద్య సేవలు అందించడం ఎంతో అవసరమన్నారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు నాణ్యమైన వైద్యం అందించే విధంగా ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది సేవలందించాలని సూచించారు. వైద్య సేవల్లో మానవత్వం, బాధ్యతతో వ్యవహరించాలని, ప్రతి రోగికి మెరుగైన చికిత్స అందేలా కృషి చేయాలని కోరారు. ఆసుపత్రి అభివృద్ధి చెందుతూ ప్రజలకు విశ్వసనీయమైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు మాజీ కౌన్సిలర్ చెన్నయ్య, తిరుపతయ్య నాయకులు పలువురు ప్రజలు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి ఆలయ పునః నిర్మాణానికి భూమిపూజ

**శివంపేట ,జూలై 3(మహాప్రభ**
శివంపేట్ మండల కేంద్రంలోని పురాతన ఆంజనేయస్వామి ఆలయ పునః నిర్మాణానికి గ్రామస్థులు భూమిపూజ నిర్వహించారు. ప్రస్తుతం ఆలయం శిథిలావస్థకు చేరడంతో పాటు రోడ్డు కంటే తక్కువ ఎత్తులో ఉండటంతో భక్తులు ఇబ్బందులు పడుతుండటంతో ఈ చర్యలు చేపట్టారు. ఆలయ పునః నిర్మాణంలో భక్తులు,



దాతలు వస్తు లేదా ధన రూపేణ సహకరించాలని ఆలయ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పూజారి రఘు శర్మ, శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రత్యేక తనిఖీలు.

**-నార్కోటిక్ డాగ్ 'జూబి' సహాయంతో దుకాణాలు, హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు.**

**-అనుమానాస్పద సమాచారం వెంటనే పోలీసులకు అందించాలి.**

**-హవెలిఘనపూర్ ఎస్సై సత్యనారాయణ.**




**మెదక్ జిల్లా,-03 జూలై, (మహాప్రభ ).**
మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలన, అక్రమ రవాణా నివారణలో భాగంగా హవేళీఘనపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సర్ధన గ్రామంలో శుక్రవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నార్కోటిక్ డాగ్ 'జూబి' సహాయంతో గ్రామంలోని హోటళ్లు, కిరాణా దుకాణాలు, టీ స్టాళ్లు, పాన్ షాపులు మరియు ఇతర అనుమానాస్పద ప్రదేశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. మత్తు పదార్థాల విక్రయం, నిల్వ, రవాణాపై ప్రత్యేక దృష్టి సారించి విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్ వలన కలిగే నష్టాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హవేళీఘనపూర్ ఎస్ఐ సత్యనారాయణ మాట్లాడుతూ, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్, నిషేధిత పొగాకు ఉత్పత్తులు లేదా ఇతర మాదక ద్రవ్యాల విక్రయం, నిల్వ, రవాణా వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దుకాణదారులు చట్టాలను తప్పనిసరిగా పాటించాలని, నిషేధిత వస్తువులను విక్రయించవద్దని సూచించారు. గ్రామాల్లో ఎక్కడైనా మత్తు పదార్థాల విక్రయం లేదా వినియోగం జరుగుతున్నట్లు తెలిసినా, అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-112కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. మత్తు పదార్థాల రహిత సమాజ నిర్మాణంలో ప్రజల సహకారం ఎంతో కీలకమని, జిల్లాలో ఇటువంటి ప్రత్యేక తనిఖీలు, అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో హవేళీఘనపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, నార్కోటిక్ డాగ్ హ్యాండ్లర్ శ్రావణ్ పాల్గొన్నారు.

# సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటూ సమర్థవంతమైన పోలీసింగ్ అందించాలి.

**-రాష్ట్ర పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన డీజీపీ సి.వి. ఆనంద్, ఐపీఎస్.**



**మెదక్ జిల్లా.,-03 జూలై, (మహాప్రభ ).**
తెలంగాణ రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్, ఐపీఎస్ శుక్రవారం రాష్ట్రంలోని పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు కీలక అంశాలపై సమీక్ష చేపట్టారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు మెదక్ జిల్లా పోలీసు కార్యాలయం నుంచి జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేసుల దర్యాప్తు పురోగతి, కేసుల వివరాల ఆన్‌లైన్ నమోదు, సీసీటీవీ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నిర్వహణ, ఈ-సాక్ష్య పోర్టల్ వినియోగం, ఇంటి వద్ద నుంచే కేసుల నమోదు, డయల్-100 కాల్స్‌పై పోలీసుల స్పందన, ప్రజలకు అందిస్తున్న పోలీసు సేవలు, కేసుల్లో నేరస్థులకు శిక్షలు పడేలా తీసుకోవాల్సిన చర్యలు, కోర్టు అధికారులతో సమన్వయం, పోలీసు విధుల నిర్వహణ తదితర అంశాలపై విస్తృతంగా సమీక్షించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ ఆధునిక పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని సూచించారు. కేసుల దర్యాప్తులో ప్రతి పురోగతిని ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, పెండింగ్ కేసులు లేకుండా వేగవంతంగా దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శకమైన, వేగవంతమైన పోలీసు సేవలు అందించాలని, డయల్-100కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించి బాధితులకు భరోసా కల్పించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ మాట్లాడుతూ, ఈ సంవత్సరం జిల్లాలో ఇప్పటివరకు 14 కేసుల్లో నేరస్థులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శివంపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన మహిళ హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు విధించబడిన కేసు గురించి డీజీపీ ప్రత్యేకంగా సమీక్షించారు. ఈ కేసులో అప్పటి దర్యాప్తు అధికారి సీఐ శ్రీధర్ మరియు ప్రస్తుత దర్యాప్తు అధికారి వెంకట రాజా గౌడ్లను డీజీపీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. హత్య జరిగిన వెంటనే సాక్ష్యాధారాలను శాస్త్రీయంగా సేకరించడం, సాక్షుల వాంగ్మూలాలను పకడ్బందీగా నమోదు చేయడం, కోర్టు విచారణ సమయంలో సాక్షులను సమర్థవంతంగా సిద్ధం చేయడం వల్ల నిందితుడికి జీవిత ఖైదు శిక్ష పడేలా చేయగలిగినట్లు వివరించారు. ఈ కేసును విజయవంతంగా దర్యాప్తు చేసి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి, ప్రస్తుత దర్యాప్తు అధికారులను డీజీపీ సి.వి. ఆనంద్, ఐపీఎస్ అభినందించారు.

# భూ రీసర్వే ప్రక్రియను నిర్దేశిత గడువులోగా, ఎలాంటి జాప్యం లేకుండా పారదర్శకంగా పూర్తి చేయాలి.

**-రాష్ట్ర రెవెన్యూ కార్యదర్శి**

**-భూ పరిపాలన ప్రధాన కమిషనర్ డీ.ఎస్ లోకేష్ కుమార్.**



**మెదక్ జిల్లా -03 జూలై, (మహాప్రభ ).**
మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా కలెక్టరేట్ కార్యాలయంలో వీడియో సమావేశ మందిరంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ కమిషనర్, భూభారతి ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ,జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, అదనపు కలెక్టర్ నగేష్, ఏడి ల్యాండ్ సర్వే కిషన్ సంబంధిత ఆర్డీవోలు, తాహసిల్దార్లు, లైసెన్స్ సర్వేయర్లతో జిల్లాలో భూ సర్వే అమలు తీరు, భూభారతి, సాదా బైనామా , రెవిన్యూ సదస్సులు నిర్వహణ సంబంధిత అంశాలపై భూ పరిపాలన ప్రధాన కమిషనర్ డీఎస్ లోకేష్ కుమార్ సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా భూ పరిపాలన ప్రధాన కమిషనర్ డీఎస్ లోకేష్ కుమార్ మాట్లాడుతూ.. మెదక్ జిల్లాలో 24 గ్రామాలు రీ సర్వే ఎంపికకగా 7 గ్రామాల్లో పూర్తి రీ సర్వే పూర్తి అయిందని,18 గ్రామ సభలు నిర్వహించారని తెలిపారు. మిగతా జిల్లాలతో పోలిస్తే మెదక్ జిల్లా సమర్థవంతంగా భూ సర్వే నిర్వహించడంపై హర్షం వ్యక్తం చేశారు. భూముల రీ సర్వే ప్రక్రియలో తాసిల్దార్లు ఆర్డీవోలు చిత్తశుద్ధితో వ్యవహరించాలని క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న అంశాలను భూ పరిపాలన నిబ నిబంధనలకు లోబడి సర్వే ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ భూ సర్వేలో ప్రభుత్వ భూముల పరిరక్షణలో పటిష్ట చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించేటప్పుడు దారిద్య రేఖకు దిగువన ఉన్న నిజమైన భూ లబ్ధిదారులకు న్యాయం చేసే దిశగా ఈ రీ సర్వే జరగాలని స్పష్టం చేశారు. భూముల రీసర్వే ప్రక్రియకు సంబంధించి ఎక్విప్మెంట్స్ సరిపడా అందుబాటులో ఉంచుతామన్నారు. లైసెన్స్ సర్వేయర్లకు ల్యాండ్ పార్సిల్ మ్యాప్స్ భూముల సరిహద్దులు స్పష్టంగా ఉండేందుకు వీలుగా కొత్తగా ల్యాండ్ పార్శిల్ మ్యాప్ నంబర్లను కేటాయిస్తున్నట్లు తెలిపారు. వివాదాల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటూ గతంలో రికార్డుల్లో ఉన్న వ్యత్యాసాలను సరిచేస్తూ, సరిహద్దు వివాదాలను త్వరితగతిన పరిష్కరించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలతో పటిష్ట ప్రణాళికతో ఈ సర్వే ప్రక్రియ పూర్తి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సేవలు, మ్యుటేషన్ ప్రక్రియలు పారదర్శకంగా, జాప్యం లేకుండా అందించాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 134 గ్రామాలు సర్వే ప్రక్రియ పూర్తి అయినవని తెలిపారు.భూ సర్వే నిర్వహించేటప్పుడు గ్రామ సభలు ఏర్పాటు చేసేటప్పుడు డెడ్ లైన్ తప్పనిసరిగా పాటించాలన్నారు. గ్రామసభల తేదీలు వాయిదా వేయకూడదని స్పష్టం చేశారు భూ సర్వేలో బౌండరీ ఫిక్సింగ్, ప్రభుత్వ భూములు గ్రామకంఠం సంబంధిత విషయాలలో పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. గతంలో 1946 సంవత్సరంలో సర్వే నిర్వహించడం జరిగిందని అప్పటినుండి ఎలాంటి సర్వే జరగలేదని భూముల రి సర్వే ప్రక్రియ చేపట్టి నిజమైన భూలబ్ధిదారులకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. లైసెన్స్ సర్వేయర్స్ కు గౌరవ వేతనం అందించే విషయంలో సుముఖత వ్యక్తం చేస్తూ వారం వారం చెల్లింపులు చేసేలా చర్యలు తీసుకోవాలని ల్యాండ్ సర్వేయర్ ఏ, డి కిషన్ ను ఆదేశించారు.అనంతరం సాదాబైనామ, భూభారతి పెండింగ్ దరఖాస్తులపై మండలాల వారీగా రివ్యూ నిర్వహించారు. పెండింగ్ దరఖాస్తులు కట్ ఆఫ్ డేట్ పెట్టుకుని పరిష్కరించాలన్నారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ కమిషనర్ మరియు భూభారతి ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ ..ఎంజాయ్ మెంట్ సర్వే నిర్వహణ అత్యంత పారదర్శకంగా జరగాలని గతంలో నిర్వహించే సర్వే సాధారణ ఎక్విప్మెంట్తో జరిగిందని ఇది పూర్తిగా డిజిటల్ సర్వేనని సమర్థతతో పూర్తిచేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ, రీ-సర్వే కార్యక్రమం నిర్దేశిత గడువులోగా, అత్యంత ఖచ్చితత్వంతో పూర్తి కావడానికి జిల్లా యంత్రాంగం పటిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తుందని, కమిషనర్ ఆదేశాల మేరకు పనుల వేగాన్ని మరింత పెంచుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా జరగాలి

**-అదనపు కలెక్టర్ హరిసింగ్**



**మోత్కూర్, -03 జూలై, (మహాప్రభ ).**
స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూర్యాపేట అదనపు కలెక్టర్ (రెవెన్యూ) హరిసింగ్ ఆదేశించారు. ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలంలోని కొండగడప, పాటిమట్ల గ్రామాల్లో జరుగుతున్న ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను జాయింట్ కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేయడంతో పాటు, వాటిని నింపే విధానంపై ఓటర్లకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు.ప్రతి దరఖాస్తు ఫారాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ఓటర్ల వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన ధ్రువపత్రాలను సమర్పిస్తూ బీఎల్‌వోలకు ప్రజలు సహకరించి నమోదు ప్రక్రియను విజయవంతం చేయాలని హరిసింగ్ కోరారు.ఈ పరిశీలనలో తహశీల్దార్ జ్యోతి, ఆర్ఐ సుమన్, బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు

# ఏడుపాయల హుండీ ఆదాయం రూ.65లక్షల 89వేలు

**-ఆలయ ఈఓ వీరేశం**




**మెదక్ జిల్లా03జూలై (మహాప్రభ ).**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఏడుపాయల వనదుర్గా మాత ఆలయ హుండీనీ శుక్రవారం గోకుల్ షెడ్ లో లెక్కించినట్లు ఆలయ ఈఓ వీరేశం తెలిపారు.లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయ శాఖమెదక్ జిల్లా ఇన్స్పెక్టర్ రంగారావు ఆధ్వర్యంలో నిర్వహించినట్లు వెల్లడించారు.శ్రీవెంకట అన్నమాచార్య సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించామన్నారు.77 రోజులకు గాను హుండీ ఆదాయం రూ.65 లక్షల 89 వేల 200 రూపాయలు, మిశ్రమ బంగారం 000.038.000 గ్రాములు, మిశ్రమ వెండి 001.230.000 గ్రాములు వచ్చినట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్,మధుసూదన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి,సాయిబాబా, నరేశ్,మహేష్,యాదగిరి, దీపక్ రెడ్డి,బలరాం, తదితరులు పాల్గొన్నారు. లెక్కింపు సందర్భంగా పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

# బడి ఈడు పిల్లలకి అక్షరాభ్యాసం ప్రభుత్వ పాఠశాలలో నాణ్యతమైన విద్య

**-విద్యాధికారి శ్రీహరి**





**గాంధారి, జూలై 3 (మహాప్రభ)**
ప్రభుత్వ పాఠశాలలో నాణ్యతమైన విద్య విద్యాధికారి శ్రీహరి గాంధారి మండల జువ్వాడి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పూర్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించడం జరిగింది. ఇందులో భాగంగా పాఠశాలలో నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొని పిల్లల తల్లిదండ్రులకు ప్రభుత్వం పిల్లలకు కల్పిస్తున్న సౌకర్యాలను వివరించి ప్రతిరోజు తప్పకుండ పాఠశాలకు పంపాలని తెలియజేయడం జరిగింది. అనంతరం ఉపాధ్యాయులకు పాఠశాల నిర్వహణ గురించి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శాంతబాయి, వార్డు మెంబర్లు, ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ , ఉపాధ్యాయులు, గ్రామ కార్యదర్శి చంద్రకాంత్ తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రవీణ్ కుమార్ భద్రత కొనసాగించాలి




**నారాయణఖేడ్ -03 జూలై, (మహాప్రభ ).**
మాజీ ఐపిఎస్ అధికారి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ కు కల్పించిన భద్రతను తిరిగి కొనసాగించాలంటూ స్వేరోస్ సభ్యులు శుక్రవారం సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా నిరసనలు చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బీబీపేట్ కె.రాజు స్వేరో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మరియు ఆయన కుటుంబంపై కావాలని కుట్రలు చేస్తుందని,వెంటనే కుట్రలు మానుకోవాలని,లేనియెడల రాబోయే రోజుల్లో స్వేరోస్ సభ్యుల సత్తా చూపించాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ వినోద్ కుమార్,శేఖర్,స్పోక్స్ పర్సన్ మల్లేష్ గౌడ్, ప్రభు,ఆర్గనైజింగ్ సెక్రటరీ అనిత, రాములు,సురేష్,రవి, సంపత్,ప్రణీత్, దేవన్న,సల్మాన్, యాదు,ఫణి,అంకిత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరంలో సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



**మహేశ్వరం, -03 జూలై, (మహాప్రభ ).**
మహేశ్వరం మండలం ఎండి తండ గ్రామపంచాయతీ కి చెందిన ఆంబోత్ హేమ్లు నాయక్ గారికి సీఎంఆర్ఎఫ్ 42,500 రూపాయల చెక్కును కేఎల్ఆర్ సార్ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో అరుణ గోపాల్ నాయక్ ఉపసర్పంచ్ సురేఖ సురేష్ వార్డు సభ్యులు రాణి దేవేందర్ గ్రామ శాఖ అధ్యక్షులు దశరత్ నాయక్ ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు నాగేందర్ నాయక్ రవి నాయక్ ఏ హరి సింగ్ నాయక్ లక్ష్మణ్ నాయక్ పాల్గొనడం జరిగింది

# బిజినెస్

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్..
## సెన్సెక్స్ 261 పాయింట్లు లాభం..


### -దూసుకెళ్లిన హెచ్‌సీఎల్ టెక్ షేర్లు



భారత స్టాక్ మార్కెట్ శుక్రవారం లాభాల్లో ముగిసింది. వరుసగా మూడో రోజు లాభంతో ఈ వారం ట్రేడింగ్ ముగిసింది. సెన్సెక్స్ 261 పాయింట్లు, నిఫ్టీ 95 పాయింట్లు లాభపడ్డాయి. మార్కెట్‌లో అస్థిరత, లాభాల స్వీకరణ కొనసాగినప్పటికీ చివరకు ట్రేడింగ్ లాభాల్లో ముగియడం విశేషం. ఉదయం 9.15 గంటలకు మార్కెట్ లాభాల్లో ప్రారంభమైంది. ఉదయం బీఎస్ఈ సెన్సెక్స్ దాదాపు 450 పాయింట్ల లాభంతో 77,950 వద్ద, ఎన్ఎస్ఈ నిఫ్టీ 150 పాయింట్ల లాభంతో 24,300 వద్ద ప్రారంభమైంది. చివరకు సెన్సెక్స్ 261 పాయింట్ల లాభంతో 77,763 వద్ద, నిఫ్టీ 95 పాయింట్ల లాభంతో 24,270 వద్ద ముగిసింది. శుక్రవారం నాటి ట్రేడింగ్‌లో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు భారీగా దూసుకెళ్లాయి. ఈ సంస్థ షేర్లు దాదాపు 5.80% దూసుకెళ్లాయి. టెక్ మహీంద్రా 1.81%, బజాజ్ ఫిన్‌సర్వ్ 2.13%, భారతీ ఎయిర్‌టెల్ 1.81%, సన్‌ఫార్మా 1.77% లాభపడ్డాయి. నిఫ్టీ రియాల్టీ షేర్లు, ఐటీ, ఎఫ్ఎంసీజీ, మెటల్, ఫార్మా షేర్లు కూడా లాభాల్లో ముగిశాయి. బ్యాంకింగ్ షేర్లలో యాక్సిస్ బ్యాంక్ అత్యధికంగా 1.56% నష్టపోయింది. ఎస్బీఐ 1.13%, మహీంద్రా అండ్ మహీంద్రా 1.1%, లార్సన్ అండ్ టర్బో 0.83% నష్టపోయాయి. అంతర్జాతీయంగా చమురు ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 71 డాలర్ల వద్ద కొనసాగుతోంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 95.22గా ఉంది. బంగారం ఔన్స్ ధర అంతర్జాతీయ మార్కెట్‌లో 4,179 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. మరోవైపు ఆసియా మార్కెట్లు శుక్రవారం స్వల్పంగా లాభాల్లో ముగిశాయి. దక్షిణ కొరియా కోస్పి 1.4 శాతం, జపాన్ నిక్కీ 0.3 శాతం లాభపడ్డాయి.

## ఆ 'ఏడు' యాప్స్‌ను వెంటనే తొలగించండి..

### -గూగుల్, ఆపిల్‌కు కేంద్రం నోటీసులు ..!



సాంకేతిక దిగ్గజ సంస్థలైన గూగుల్ , ఆపిల్‌కు కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార మంత్రిత్వ శాఖ నోటీసులు పంపింది. ఎలక్ట్రానిక్ రిక్షాలు, వాహనాలకు సమస్యలు తెస్తూ.. వాటి పాలిట విలన్‌లా మారిన 'ఏడు' యాప్స్‌ను వెంటనే తొలగించాలని ఈ రెండు సంస్థలను కోరింది. ఈ-రిక్షాలు, ఎలక్ట్రానిక్ వాహనాల బ్యాటరీల పనితీరును దెబ్బతీస్తున్న ఈ యాప్స్‌ను తమ ఆండ్రాయిడ్, ఐఓఎస్ యాప్ స్టోర్ నుంచి తీసేయాలని గూగుల్, యాపిల్ కంపెనీలకు విజ్ఞప్తి చేసింది. ఈమధ్య ఎలక్ట్రానిక్ రిక్షాలు, ఈవీ వాహనాల వాడకం ఎక్కువైంది. అదే సమయంలో గూగుల్, యాపిల్‌కు సంబంధించిన యాప్స్ ఈవీ వాహనాల బ్యాటరీ వ్యవస్థను పనితీరును దెబ్బతీస్తున్నాయనే ఫిర్యాదులు వస్తున్నాయి. దాంతో, ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార మంత్రిత్వ శాఖ గూగుల్, యాపిల్ సంస్థలకు నోటీసులు ఇచ్చింది. ఈవీ రిక్షాలు, ఈవీ వాహనాల బ్యాటరీలను అకస్మాత్తుగా ఆగిపోయేలా చేస్తున్న దీూ-దీమీ, SMART BMS, LOSSIGY వంటి ఏడు యాప్స్‌ను వెంటనే తొలగించాలని నోటీసుల్లో పేర్కొంది. ఇటువంటి యాప్స్ సాయంతో ఈవీ వాహనదారుల ప్రమేయం, అనుమతి లేకుండానే వాహనాలను నిలిపివేసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసిన ప్రభుత్వం.. తక్షణమే వీటిని తమ యాప్స్ స్టోర్, ఐఓఎస్ నుంచి తొలగించాలని కోరింది. అయితే.. ప్రభుత్వం నోటీసులపై గూగుల్, యాపిల్ సంస్థలు స్పందించాల్సి ఉంది.

## రూ.11 లక్షలకే హ్యుందాయ్ క్రెటా ఎలక్ట్రిక్ కారు

భారత ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్‌లో హ్యుందాయ్ మోటార్ ఇండియా క్రెటా ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ కోసం బ్యాటరీ-యాజ్-ఎ-సర్వీస్ మోడల్‌ను ప్రవేశపెట్టింది. దీనితో బ్యాటరీ ధరను వాహనం ధర నుంచి వేరు చేసి, క్రెటా ఎలక్ట్రిక్ ప్రారంభ ఎక్స్‌షోరూమ్ ధరను రూ.10.99 లక్షలకు తగ్గించింది. వినియోగదారులు తక్కువ ధరకు కారును కొనుగోలు చేసి, బ్యాటరీ కోసం సబ్‌స్క్రిప్షన్ లేదా ఈఎంఐ ఎంచుకోవచ్చు. బ్యాటరీ ఈఎంఐ ఖర్చు కిలోమీటరుకు రూ.3.90 నుంచి ప్రారంభమవుతుంది.




# స్పోర్ట్స్


## వరసగా నాలుగోసారి 16వ రౌండ్‌కు స్విట్జర్లాండ్..
## అల్జీరియా ఖేల్‌ఖతం..!



ఫిఫా వరల్డ్‌కప్ 2026 నాకౌట్ దశలో స్విట్జర్లాండ్ దుమ్మురేపింది. ఉత్కంఠ రేపిన 32వ రౌండ్‌లో సాంకేతికంగా బలమైన అల్జీరియా ను చిత్తుగా ఓడించింది. ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా 2-0తో గెలుపొందిన స్విస్ టీమ్ 16వ రౌండ్‌కు దూసుకెళ్లింది. ఫిఫా వరల్డ్‌కప్‌లో నాలుగోసారి స్విట్జర్‌లాండ్ ఈ రౌండ్‌లో ప్రవేశించింది. స్విట్జర్‌లాండ్ జట్టు 16వ రౌండ్‌లో అడుగుపెట్టింది. శుక్రవారం జరిగిన 32వ రౌండ్‌లో అల్జీరియాపై సంపూర్ణ ఆధిపత్యం చెలాయించిన స్వీస్ టీమ్ 2-0తో ముందంజ వేసింది. మెగా టోర్నీలో గొప్పగా రాణిస్తున్న అల్జీరియా వ్యూహాల్ని స్విట్జర్‌లాండ్ సమర్ధంగా తిప్పికొట్టింది. ఆట మొదలైన 10వ నిమిషంలోనే జోహన్ మన్జాంబి గోల్ అందించాడు. అల్జీరియా ఆటగాళ్ల నుంచి చాకచక్యంగా బంతిని తప్పించిన జోహన్.. ఎడమవైపు నుంచి బంతిని గోల్ పోస్ట్‌లోకి పంపాడు. రెండో అర్ధ భాగం ఆరంభంలోనే డాన్ డోయో మరో గోల్ కొట్టగా స్విట్జర్‌లాండ్ 2-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఊహించని ఓటమితో అట్లాస్ లయన్స్ ఇంటిదారి పట్టగా.. ఆ జట్టు కెప్టెన్ రియాజ్ మహ్రేజ్ అంతర్జాతీయ కెరీర్ సైతం ముగిసినట్టైంది.

## ఏడాది తర్వాత వన్డేల్లో ఆర్చర్

### - భారత్‌తో సిరీస్‌కు ఆ నలుగురిపై వేటు..!






ఐపీఎల్-19లో, ఆపై స్వదేశంలో న్యూజిలాండ్‌పై చెలరేగిన జోఫ్రా ఆర్చర్ కష్టానికి ఫలితం దక్కింది. దాదాపు ఏడాది క్రితం చివరి వన్డే ఆడిన ఈ స్పీడ్‌స్టర్ భారతతో సిరీస్‌కు ఎంపికయ్యాడు. సస్సెక్స్ ఆల్‌రౌండర్ జేమ్స్ కొల్స్ సైతం తొలిసారి వన్డే జెర్సీ వేసుకోనున్నాడు. సొంతగడ్డపై భారత్‌తో మూడు వన్డే సిరీస్‌కు శుక్రవారం ఇంగ్లండ్, వేల్స్ బోర్డు ప్రకటించిన స్క్వాడ్‌ను ఆర్చర్, జేమ్స్‌కు చోటు దక్కింది. హ్యారీ బ్రూక్ సారథికి పూర్తి స్థాయిలో వన్డే పగ్గాలు అప్పగిస్తూ 16 మందితో కూడిన బృందాన్ని ఈసీబీ ఎంపిక చేసింది. వచ్చే ఏడాది వన్డే ప్రపంచకప్ సన్నాహకాల్లో ఉన్న ఇంగ్లండ్ కూర్పుపై దృష్టి సారిస్తోంది. స్వదేశంలో భారత జట్టుతో టీ20 సిరీస్ అనంతరం మొదలయ్యే వన్డే సమరంతోనే స్క్వాడ్‌ను పటిష్టం చేసుకోవాలని భావించిన ఈసీబీ.. శుక్రవారం వన్డే బృందాన్ని ప్రకటించింది ఈసీబీ. ఈ ఏడాది ఆరంభంలో శ్రీలంక పర్యటనకు దూరమైన పేసర్లు గస్ అట్కిన్సన్, సకీబ్ మహమూద్‌లను సెలెక్టర్లు ఎంపిక చేశారు. అదే సమయంలో లంక సిరీస్‌లో ఆడిన నలుగురిపై వేటు వేశారు. శ్రీలంకపై నిరాశపరిచిన ఓపెనర్ జాక్ క్రాలే, పేసర్లు జేమీ ఓవర్టన్, బ్రైడన్ కార్సే, ల్యూక్ వుడ్‌లను తప్పించి.. వీరి స్థానంలో ఆర్చర్, అట్కిన్సన్, సకీబ్, కోల్స్‌ను తీసుకుంది ఈసీబీ. 2027లో దక్షిణాఫ్రికా, నమీబియా, జింబాబ్వే సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న వన్డే వరల్డ్‌కప్ లక్ష్యంగా స్క్వాడ్‌ను ఎంపిక చేశారు సెలెక్టర్లు. ఇక.. భారత్, ఇంగ్లండ్ మధ్య జూలై 14 నుంచి మూడు వన్డేల సిరీస్ మొదలవ్వనుంది. తొలి వన్డే ఎడ్జ్‌బాస్టన్‌లో.. రెండోది కార్డిఫ్‌లో జూలై 16న, మూడోది లార్డ్స్‌లో జూలై19న జరుగున్నాయి.

**ఇంగ్లండ్ వన్డే స్క్వాడ్ :** బెన్ డకెట్, జోస్ బట్లర్, జాకబ్ బెథెల్, జో రూట్, టామ్ బ్యాంటన్, హ్యారీ బ్రూక్(కెప్టెన్), విల్ జాక్స్, జేమ్స్ కొలెస్, సామ్ కరన్, లియాం డాసన్, ఆదిల్ రషీద్, సకీబ్ మహమూద్, రెహాన్ అహ్మద్, జోఫ్రా ఆర్చర్, గస్ అట్కిన్సన్, ఆర్చర్, జోష్ టంగ్.


## వీడ్కోలుకు తొందరేమీ లేదు..
## వరల్డ్‌కప్ తర్వాతే ఏ నిర్ణయమైనా..!



ఫిఫా వరల్డ్‌కప్‌లో అదరగొడుతున్న క్రిస్టియానో రొనాల్డో తన వీడ్కోలుపై వస్తున్న వార్తలను ఖండించాడు. 32వ రౌండ్‌లో క్రొయేషియా పై గోల్ కొట్టిన రొనాల్డో మ్యాచ్ అనంతరం మీడియాతో మాట్లాడాడు. సోదరి కతియా అవీరో చెబుతున్నట్టుగా తాను ఇప్పట్లోనే కెరీర్‌ను ముగించడం లేదని కుండబద్దలు కొట్టేశాడీ పోర్చుగల్ స్టార్ ఆటగాడు. అయితే.. ఏ నిర్ణయమైనా ఫిఫా వరల్డ్‌కప్ తర్వాతే అని రొనాల్డో చెప్పాడు. పోర్చుగల్ ఫార్వర్డ్ క్రిస్టియానో రొనాల్డో వీడ్కోలు వార్తలపై స్పందించాడు. ఫిఫా వరల్డ్‌కప్ మధ్యలోనే తన రిటైర్మెంట్‌పై వినిపిస్తున్న ఊహాగానాలకు అతడు తెరదించాడు. క్రొయేషియాతో మ్యాచ్‌లో సూపర్ గోల్‌తో జట్టును గెలిపించిన ఈ స్టార్ ఆటగాడు.. 'ఇప్పుడు వీడ్కోలు గురించిన చర్చ ఎందుకు?' అని మీడియాను ప్రశ్నించాడు. 'వీడ్కోలు గురించి మాట్లాడేందుకు ఇంకా సమయం ఉంది. ఫిఫా వరల్డ్‌కప్‌లో విజయం లేదా ఓటమి అనంతరం ఏదో ఒక నిర్ణయం తీసుకుంటా. నా కుటుంబంతో మాట్లడి సరైన నిర్ణయం ప్రకటిస్తా. ఇప్పుడు టోర్నమెంట్ కొనసాగుతున్నందున నేను దాని గురించి ఆలోచించడం లేదు. ప్రస్తుతానికి అంతా సజావుగా సాగుతోంది. నావరకైతే ప్రస్తుతాన్ని ఆస్వాదించడం, పోర్చుగల్ విజయాల్లో భాగమవ్వడం చాలా ప్రధానం' అని రొనాల్డో పేర్కొన్నాడు. ఈమధ్య స్పోర్ట్స్ టీవీతో రొనాల్డో సోదరి కతియా అవీరా మాట్లాడుతూ.. 'ఈసారి ఫిఫా వరల్డ్‌కప్ రొనాల్డోకు ఆఖరు. ఈ టోర్నీతో అతడు వీడ్కోలు పలకనున్నాడని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. అయితే.. ఈరోజే అతడు రిటైర్మెంట్ ప్రకటిస్తాడని కచ్చితంగా చెప్పలేను. కానీ, త్వరలోనే మీరు వీడ్కోలు వార్త వింటారు. ఇది అతడి ఆఖరి వరల్డ్‌కప్ అని నేను నమ్ముతున్నా' అని వెల్లడించింది.

# రామ్ చరణ్ సరసన ముచ్చటగా మూడోసారి..

## ఈ సారైన సెంటిమెంట్ బ్రేక్ చేస్తుందా?



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, స్టార్ దర్శకుడు సుకుమార్ కాంబినేషన్‌లో రూపొందనున్న ఆర్‌సీ17పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. 'రంగస్థలం' వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత వీరిద్దరి కలయికలో మరో సినిమా రానుండటంతో అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సినీ వర్గాల్లో వినిపిస్తున్న ప్రచారం ప్రకారం, ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన బాలీవుడ్ నటి కియారా అద్వానీను కథానాయికగా పరిశీలిస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. అయితే దీనిపై చిత్రబృందం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.తాజా ప్రచారం ప్రకారం, సుకుమార్ ఈ సినిమాలో హీరోయిన్ పాత్రను కేవలం గ్లామర్‌కే పరిమితం కాకుండా, కథను ప్రభావితం చేసే బలమైన పాత్రగా రూపొందించినట్లు తెలుస్తోంది. నటనకు ప్రాధాన్యం ఉన్న ఈ పాత్రకు కియారా సరిపోతుందనే అభిప్రాయం మేకర్స్‌లో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. కియారా పేరు వినిపించగానే మెగా అభిమానుల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో రామ్ చరణ్, కియారా జంటగా నటించిన వినయ విధేయ రామ, గేమ్ ఛేంజర్ ఆశించిన స్థాయిలో బాక్సాఫీస్ విజయాన్ని అందుకోలేకపోయాయి. దీంతో అదే జోడీ మరోసారి రిపీట్ అయితే సెంటిమెంట్ పరంగా మంచిది కాదని కొందరు అభిమానులు సోషల్ మీడియాలో అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు, కథకు తగ్గ మరో హీరోయిన్‌ను ఎంపిక చేయాలని కూడా సూచిస్తున్నారు. అయితే సుకుమార్ గతంలో కూడా పాత్రకు ఎవరు న్యాయం చేస్తారనే అంశానికే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. 'రంగస్థలం' సమయంలో కూడా హీరోయిన్ పాత్ర ఎంపికపై పలు సందేహాలు వ్యక్తమైనప్పటికీ, చివరికి సమంత రూత్ ప్రభు పోషించిన రామలక్ష్మి పాత్ర ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. అందువల్ల ఆర్‌సీ17లో కూడా సెంటిమెంట్ల కంటే పాత్రకు తగిన నటినే ఎంపిక చేసే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం ఆర్‌సీ17కు సంబంధించిన హీరోయిన్ ఎంపికపై సోషల్ మీడియాలో అనేక కథనాలు చక్కర్లు కొడుతున్నప్పటికీ, చిత్రబృందం నుంచి ఎలాంటి అధికారిక ధృవీకరణ రాలేదు. హీరోయిన్‌గా కియారా అద్వానీనే ఫైనల్ అవుతారా? లేక మరో నటిని ఎంపిక చేస్తారా? అన్న విషయంపై స్పష్టత రావాలంటే మేకర్స్ అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే.




# లెనిన్' ట్రైలర్‌పై సినీ తారల ప్రశంసలు..

## అఖిల్‌పై మహేష్ బాబు స్పెషల్ పోస్ట్ వైరల్





అక్కినేని యువ హీరో అఖిల్ అక్కినేని నటిస్తున్న తాజా చిత్రం లెనిన్ విడుదలకు సిద్ధమవుతోంది. మురళీ కిశోర్ అబ్బూరు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం జూలై 10న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. చాలా కాలంగా భారీ విజయం కోసం ఎదురుచూస్తున్న అఖిల్‌కు ఈ సినిమా కీలకంగా మారింది. ఇటీవల విడుదలైన ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించడంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. ట్రైలర్ చూసిన తర్వాత సూపర్ స్టార్ మహేష్ బాబు సోషల్ మీడియా వేదికగా చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపారు.లెనిన్ ట్రైలర్ చాలా ఎంజాయ్ చేశాను. అఖిల్ తన పాత్రలో హృదయాన్ని, ఆవేశాన్ని అద్భుతంగా చూపించాడు. ప్రతి ఫ్రేమ్‌లో అతని నటన ఆకట్టుకుంది. జూలై 10న విడుదల కానున్న ఈ సినిమాతో మొత్తం చిత్ర బృందానికి భారీ విజయం దక్కాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అంటూ ఆయన పోస్టు చేశారు. మహేష్ బాబు చేసిన ఈ పోస్టుకు స్పందించిన అఖిల్.. "అన్నా.. మీ పోస్టు మా ముఖాల్లో పెద్ద చిరునవ్వు తీసుకొచ్చింది. మీకు ఎంత థ్యాంక్స్ చెప్పినా తక్కువే" అంటూ కృతజ్ఞతలు తెలిపాడు. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కూడా ట్రైలర్‌పై ప్రశంసలు కురిపించారు. ట్రైలర్ అద్భుతంగా ఉంది. నా ప్రియమైన సోదరుడు అఖిల్ అదరగొట్టాడు అంటూ ఆయన అభినందించారు.అలాగే హీరో నాని కూడా ట్రైలర్‌పై స్పందిస్తూ, లెనిన్‌తో అఖిల్ పెద్ద విజయాన్ని అందుకోవాలని కోరుకుంటున్నాను. ట్రైలర్ చాలా బాగుంది. ప్రతి ఫ్రేమ్‌లో అతని కష్టపడిన తీరు కనిపిస్తోంది. ఈ సినిమా తప్పకుండా విజయాన్ని అందుకుంటుందనే నమ్మకం ఉంది అని పేర్కొన్నారు. దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కుమారుడు ఎస్.ఎస్. కార్తికేయ కూడా ట్రైలర్‌పై ప్రశంసలు కురిపించారు. లెనిన్ ట్రైలర్ బ్లాస్ట్ అయింది. అఖిల్.. ఇది నీ కెరీర్‌లోనే అత్యుత్తమ చిత్రంగా నిలిచేలా కనిపిస్తోంది. ఈ పాత్ర కోసమే నువ్వు పుట్టినట్టుంది. నీలో కనిపించిన ఫైర్, కమిట్‌మెంట్ అద్భుతంగా ఉన్నాయి. సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. చిత్రబృందానికి శుభాకాంక్షలు అని ఆయన సోషల్ మీడియాలో పేర్కొన్నారు. ఈ పోస్టులకు కూడా అఖిల్ స్పందిస్తూ అందరికీ ధన్యవాదాలు తెలిపారు. 'లెనిన్' రాయలసీమ నేపథ్యంలో సాగే యాక్షన్, ఎమోషనల్ లవ్ స్టోరీగా తెరకెక్కుతోంది. జూలై 10న విడుదల కానున్న ఈ సినిమాతో అఖిల్ కమ్‌బ్యాక్ ఇవ్వాలని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# శ్రద్ధాకపూర్ మూడింతల పారితోషికం

హిందీ చిత్రసీమలో ప్రతిభావంతురాలైన కథానాయికగా గుర్తింపును తెచ్చుకుంది శ్రద్ధాకపూర్. ప్రస్తుతం ఆమె ప్రసిద్ధ మరాఠీ నృత్యకారిణి, తమాషా కళాకారిణి విఠాబాయి జీవిత కథ ఆధారంగా రూపొందిస్తున్న 'ఈథ' చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలు నెలకొన్న ఈ సినిమా ఆగస్ట్ 28న విడుదలకానుంది. ఇదిలావుండగా ఈ సినిమాకు శ్రద్ధాకపూర్ దాదాపు 15కోట్ల రెమ్యునరేషన్ తీసుకున్నదని తెలిసింది.రెండేళ్ల క్రితం చేసిన 'స్త్రీ-2' చిత్రం కోసం ఆమె కేవలం ఐదుకోట్ల పారితోషికాన్ని మాత్రమే తీసుకుందట. అయితే 'ఈథ' సినిమాలో పాత్రపరమైన సవాళ్లతో పాటు దాదాపు ఏడాది పాటు డేట్స్ కేటాయించాల్సి రావడంతో నిర్మాతలు ఆమెకు 15 కోట్ల భారీ మొత్తాన్ని అందించారని చెబుతున్నారు.

# దసరా కానుకగా 'విశ్వంభర'




మన శంకర వరప్రసాద్'తో టాలీవుడ్ రీజనల్ రికార్డులన్నింటినీ తిరగరాశారు అగ్ర కథానాయకుడు చిరంజీవి. తదుపరి చిత్రం 'విశ్వంభర' కోసం ఆయన అభిమానులంతా ఆతృతగా ఎదురు చూస్తున్న విషయం తెలిసిందే. వీఎఫ్ఎక్స్ ప్రాధాన్యత ఎక్కువగా ఉన్న సినిమా కావడంతో, నాణ్యమైన వీఎఫ్ఎక్స్ కోసం చిత్రబృందం ఎక్కువ సమయం తీసుకోవడం జరిగింది. ప్రపంచప్రఖ్యాత వీఎఫ్ఎక్స్ నిపుణులు ఈ సినిమాకు పనిచేశారు. ఈ సినిమాకు సంబంధించిన అన్ని కార్యక్రమాలూ పూర్తయినట్టు సమాచారం. అందుకే ఎట్టకేలకు రిలీజ్ డేట్‌ని మేకర్స్ లాక్ చేశారు.దసరా కానుకగా అక్టోబర్ 16న 'విశ్వంభర' థియేటర్లలో విడుదల కానున్నది. మరణానంతర లోకాల నేపథ్యంలో దేవతలు, మానవుల మధ్య జరిగే సంఘర్షణే ప్రధాన ఇతివృత్తంగా ఈ సినిమా ఉంటుందని ఇన్‌సైడ్ టాక్. విజువల్ వండర్‌గా దర్శకుడు వశిష్ట మల్లిడి ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్టు మేకర్స్ చెబుతున్నారు. త్రిష కథానాయికగా నటించిన ఈచిత్రంలో అషికా రంగనాథ్, కునాల్ కపూర్ కీలక పాత్రధారులు. యూవీ క్రియేషన్స్ పతాకంపై ఈ చిత్రం రూపొందిన విషయం తెలిసిందే. ఎం.ఎం.కీరవాణి సంగీత దర్శకుడు.

# నో బాడీ డబుల్స్ రియల్‌గా రెబల్‌స్టార్



ప్రస్తుతం ప్రభాస్ 'స్పిరిట్' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. చేతిలో వరుసగా పానిండియా సినిమాలు ఉన్నప్పటికీ తొలి ప్రాధాన్యత ఆయన 'స్పిరిట్' సినిమాకే ఇస్తున్నట్టు తెలిసింది. అడిగినన్ని బల్క్ డేట్లు ఇవ్వడంతో ప్రస్తుతం ప్రభాస్‌పై కీలక సన్నివేశాలను తెరకెక్కిస్తున్నారట దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా. ఎలాంటి ఆలస్యం లేకుండా వచ్చే ఏడాది మార్చి 5న పక్కాగా 'స్పిరిట్' విడుదలయ్యేలా ఓ ప్లాన్ ప్రకారం చిత్రీకరణ జరుపుతున్నారట. ఇదిలావుంటే.. షూటింగ్ ప్రారంభంలోనే ఏ మాత్రం బాడీ డబుల్స్‌ని ఉపయోగించనని దర్శకుడు సందీప్‌రెడ్డి వంగాకు ప్రభాస్ మాట ఇచ్చారట.ఇచ్చిన మాటకు కట్టుబడి ఏ మాత్రం బాడీ డబుల్‌ని ఉపయోగించకుండా, ప్రతి సన్నివేశాన్నీ తానే స్వయంగా చేస్తున్నారట ప్రభాస్. 'ది రాజా సాబ్' సినిమా విషయంలో బాడీ డబుల్స్ వాడకంపై వచ్చిన విమర్శలను కూడా దృష్టిలో పెట్టుకొని, తనను విమర్శించిన వారికి 'స్పిరిట్' ద్వారా ప్రభాస్ సరైన సమాధానం ఇవ్వబోతున్నారని చిత్రబృందం చెబుతున్నది. ఆవేశపరుడైన నిజాయితీ గల పోలీస్ అధికారిగా ప్రభాస్ నటిస్తున్న ఈ చిత్రంలో త్రిప్తి డిమ్రీ కథానాయిక. వివేక్ ఒబెరాయ్ విలన్‌గా నటిస్తున్నారు. హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీత దర్శకుడు. భద్రకాళి పిక్చర్స్, టి.సిరీస్ కలిసి ఈ పానిండియా చిత్రాన్ని నిర్మిస్తున్నాయి

Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com